నేటి దినపత్రిక సూర్య

బుధవారం 28 ఫిబ్రవరి 2024 పేజీలు 6

ప్రకాశం బాపట్ల




## బట్టు మల్లికార్జునరావు (పద్మశాలి)



బట్టు మల్లి కార్జునరావు పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం పార్టీలో అంకితభావంతో పని చేస్తున్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పదవ వార్డు అభ్యర్థిగా గెలు పొందారు. ప్రస్తుతం వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడిగా పార్టీకి సేవలు అందిస్తున్నారు.

# బాపట్ల పార్లమెంట్ గడ్డ..

# బడుగులకు అడ్డా!!








**బాపట్ల పార్లమెంట్ పరిధిలో పిడికిలి బిగిస్తున్న బడుగులు**

**బాపట్ల జిల్లాలో బడుగులు కీలకంగా మారనున్నారు. వారి సంఖ్య జయాప జయాలను నిర్ణయిస్తుంద నడంలో ఎలాంటి సందేహం లేదు. ఓట్లు బడుగులవి సీట్లు మాత్రం బలమైన సామాజికవర్గానికి అన్నట్లుగా తయారైందని వాస్తవ రాజకీయ ముఖచిత్రం అందరికీ అర్థమవుతుంది. అప్పుడప్పుడు ఓట్లు మావి సీట్లు మీవా అంటూ బడుగులు ప్రశ్నిస్తూ ఉన్నా వారికి రాజకీయంగా అన్యాయం జరుగుతూనే ఉంది. ఓట్లు మీవి అందలమెక్కేది మేమే అంటూ కాలరెగిరేసి పదవులను అగ్రవర్ణాలు తన్నుకుపోతున్నాయి. ఎన్నికల సమయంలో బతిమలాడి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన తరువాత అగ్రవర్ణాల నాయకులు వారి వైపు కన్నెత్తి చూడడం లేదు.**


సూర్యప్రతినిధి, బాపట్ల


బాపట్ల జిల్లాలో రేపల్లె, వేమూరు, బాపట్ల, చీరాల, అద్దంకి పర్చూరు నియోజక వర్గాలు ఉన్నాయి. అయితే ఈ నియోజక వర్గాలలో బీసీ సామాజికవర్గం అధికంగానే ఉంది. నియోజకవర్గా లలో పేదవారికి చిన్నాంగా కాలే కడుపు పట్టుకుని దూర ప్రాంతాలకు వలసలకు వెళ్లే బడుగులకు చిరునామాగా అభివృద్ధికి దూరంగా సాగు నీటి మాటేమో గానీ తాగునీటికి కటకట లాడే ప్రాంతాలు మిగిలిపోయాయి. ఎన్నికల సమయంలో బడుగుల సమస్యలపై మొసలి కన్నీరు కార్చే అగ్రవర్ణ నేతలు అధికారంలో వారిని వారికి భాగస్వామ్యం ఇచ్చేందుకు ఇష్టపడటం లేదు. ఎన్నికలలో ఎవరు గెలవాలన్నా నిర్ణయాధి కారి బడుగు బలహీన వర్గాలది అయినా గెలుపు గుర్రం ఎక్కిన తర్వాత వారి గురించి పట్టించుకునే తీరిక ఓపిక ఉండడం లేదు. బడుగు బలహీన వర్గాల నుంచి ఎదిగిన నేతలను మరింత పైకి ఎదగకుండా తొక్కేస్తున్నారు. అగ్రవర్ణాల చేతిలో నలిగిపోతున్న బడుగు నేతలు ఎందరు 2024 ఎన్నికలు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. మరి వారిని రాజకీయ పార్టీలు పట్టించుకుంటాయా వారికి టిక్కెట్లు వస్తాయా అనేది వేచి చూడాల్సిందే. సింహభాగం టిక్కెట్లు రెడ్డి సామాజిక వర్గానికి బాపట్ల జిల్లాలో ఆరు నియోజకవర్గాలు ఉండగా అందులో ఒక నియోజకవర్గ రిజర్వుడు కాగా మిగతా ఐదు నియోజకవర్గాలలో బాపట్ల నియోజకవర్గం ఓసి వైశ్యకు, రేపల్లె నియోజకవర్గం బీసీ గౌడ్ కమ్యూనిటీ, చీరాల ఓసి, పర్చూరు ఓసి, అద్దంకి ఓసి కేటాయిస్తున్నారు. 2019లో జరిగిన ఎన్నికలలో రేపల్లె చీరాల అద్దంకి పర్చూరు నియోజకవర్గాలు తెలుగుదేశం కైవసం చేసుకుంది. బాపట్ల జిల్లాలో జరగబోయే 2024 ఎన్నికలలో ఒక్క రేపల్లె నియోజకవర్గం మాత్రమే వైసిపి ప్రభుత్వం బీసీ వర్గానికి కేటాయిస్తుంది. మిగతా నాలుగు నియోజకవర్గాలలో ఓసి సామాజిక వర్గానికి చెందిన వారికి అవకాశం కల్పిస్తున్నారు.

రేపల్లె నియోజకవర్గంలో 2019లో తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా అనగాని సత్యప్రసాద్ ఎన్నికల బరిలో నిలబడి వైసీపీ అభ్యర్థి మోపిదేవి వెంకటరమణా రావుపై విజయం సాధించారు. వేమూరు నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నక్కా ఆనంద్‌బాబుపై వైసీపీ అభ్యర్థి మేరుగ నాగార్జున విజయం సాధించి ప్రస్తుతం మంత్రిగా కొనసాగుతున్నారు. బాపట్ల నియోజకవర్గంలో నుంచి కోన రఘుపతి టిడిపి అభ్యర్థిపై విజయం సాధించి డిప్యూటీ స్పీకర్‌గా పనిచేసి ఉన్నారు. చీరాల నియోజ కవర్గం నుంచి కరుణం బలరామకృష్ణమూర్తి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా విజయం సాధించి రాజకీయ కారణాల వల్ల వైసిపి ప్రభుత్వానికి దగ్గరయ్యారు. అయితే ఈసారి నియోజకవర్గం నుంచి ఆయన తనయుడు కరుణం వెంకటేష్ బరిలో నిలుస్తారని చర్చ సాగుతుంది. పర్చూరు నియోజకవర్గం నుంచి ఏలూరు సాంబశివరావు తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా విజయం సాధించి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులుగా కొనసాగు తున్నారు. అద్దంకి నియోజకవర్గంలో గొట్టిపాటి రవికుమార్ వైసీపీ అభ్యర్థిని ఓడించి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈసారి ప్రకటించే అభ్యర్థుల జాబితాలో బాపట్ల పార్లమెంటు పరిధిలో బడుగులకు ఎంత వరకు సీట్లు కేటాయిస్తారనేది సందేహంగానే మారింది.

### చీరాలకు ప్రత్యేక స్థానం

రాష్ట్ర రాజకీయాల్లో చీరాల నియోజకవ ర్గానికి ప్రత్యేక స్థానం ఉంది. ఎందుకంటే రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీల జపం చేస్తున్నాయి. అందుకే చీరాలకు ప్రత్యేక స్థానం ఉంది. చీరాలలో బీసీలు అత్యధికంగా ఉన్నారు. వారిలో యాదవ చేనేత వర్గాల వారు అధికంగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీకి ఒకప్పుడు చేరాల నియోజకవర్గం కంచుకోట. గతంలో తెలుగుదేశం పార్టీ అత్యధికంగా చేరాల సీటును బీసీలకు ఇచ్చి గెలుపొందింది. అందువలనే చీరాలలో తెలుగుదేశం పార్టీ చాలా బలంగా ఉంది. ఇప్పుడు ఎన్నికలు వచ్చినా నియోజకవర్గంలో బీసీలకు ప్రాధా న్యత ఎక్కువగా ఉంటుంది. వారివలనే గెలు పోటములు నిర్ణయించబడతాయి. చీరాల సీటు ఏ సామాజిక వర్గానికి ఇచ్చిన బీసీల వలనే గెలుపోటములు సాధ్యం. తెలుగుదేశం పార్టీ తరపున పలువురు బీసీ నేతలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. వారిలో డాక్టర్ పాలేటి రామారావు, మద్దులూరు మాలకొండయ్య, సజ్జ హేమలత, మునగపాటి వెంకటేశ్వరరావు, ఏ.బాబు ఉన్నారు.

## అనగాని సత్యప్రసాద్, తెదేపా ఎమ్మెల్యే (గౌడ)



రేపల్లె నియోజకవర్గంలో హ్యాట్రిక్ కొట్టేందుకు స్థానిక ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ సిద్ధపడుతున్నారు. 2009లో రేపల్లె నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బరిలో దిగి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. తర్వాత 2014 2019లో అధిక మెజార్టీతో విజయం సాధించి అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. గౌడ సామాజిక వర్గంలో పెద్దమనిషిగా, అన్ని సామాజిక వర్గాలను కలుపుకుంటూ అండగా ఉంటూ నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. 2014 తెదేపా ప్రభుత్వంలో తీర ప్రాంతమైన రేపల్లె నియోజకవర్గాన్ని వేల కోట్లతో అభివృద్ధి చేసి 40 ఏళ్ల రాజకీయ కుటుంబ నేపథ్యం కలిగిన వారిని సైతం ముక్కు మీద వేలు వేసుకునేలా చేసిన ఘనత ఆయనది. రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లోనూ ఈయనకు అభిమానులున్నారు. రాబోయే ఎన్నికల్లో విజయం సాధించి హ్యాట్రిక్ సాధించి రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడానికి సిద్ధంగా ఉన్నామని నాయకులు చెబుతున్నారు.

## డాక్టర్ ఈవూరి గణేష్ (గౌడ) వైకాపా



రేపల్లె వైయస్సార్ పార్టీ ఇన్చార్జిగా నియమితులైన డాక్టర్ గణేష్ కుటుంబం ఇటు రాజకీయం గాను అటు వైద్య పరంగా నియోజక వర్గంలో అందరికీ సుపరిచితులే. గణేష్ తండ్రి సుబ్బారావు రెండు పర్యాయములు ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి సేవలం దించారు. తల్లి ఈవూరి సీతారావమ్మా మూడు పర్యాయములు ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర మంత్రిగా కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సేవలు అందజేశారు. డాక్టర్ గణేష్ 2009లో ప్రజారాజ్యం పార్టీ తరఫున రేపల్లె ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాల య్యారు. తర్వాత వైద్య వృత్తికే పరిమితమై చెరుకుపల్లిలో ఈఎస్ఆర్ వైద్యశాల నడుపుతూ అందరికి తలలో నాలుకలా తయారయ్యారు. ఇటీవల కాలంలో వైయస్సార్ పార్టీ కుల సమీకరణలో భాగంగా అనూహ్యంగా డాక్టర్ గణేష్ పేరు తెరపైకి వచ్చింది.

## బొర్రా శ్రీనివాసరావు (గౌడ)



రేపల్లె నియోజకవర్గంలో అందరికీ తలలో నాలుకగా నానిన వ్యక్తి బొర్రా శ్రీనివాసరావు ఇటు న్యాయవాద వృత్తితో పాటు రాజకీయంగా కూడా సొసైటీ డైరెక్టర్‌గా సర్పంచ్‌గా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తూ ప్రస్తుతం ఈయన సతీమణి బొర్రా లక్ష్మి రేపల్లె జిల్లా పరిషత్ సభ్యురాలుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. దీంతో పాటు జై గౌడ్ బహుజన సంఘం జాతీయ అధ్యక్షులుగా బొర్రా శ్రీనివాస రావు కొనసాగుతున్నారు. నియోజకవర్గంలో లాయర్ బొర్రా శ్రీను తెలియ ని వారంటూ ఎవరు ఉండరు. ఎవరికి ఏ ఆపద వచ్చిన వారి వెన్నంటే ఉండి వారికి న్యాయం జరిగే వరకూ వారి కోసం పోరాటం చేయడంలో ప్రత్యేకతను సంపాదించు కున్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో గౌడ సామాజిక వర్గంలో అధిక సంఖ్యలో బంధువులు కూడా వీరి కుటుంబానికి ఉన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా పనిచేసిన అనుభవం ఉంది. ప్రస్తుతం రేపల్లె వైకాపా ఎమ్మెల్యే సీటు కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు.

## మురాల వాసుదేవ్ గౌడ్, బీసీ



గౌడ సామాజిక వర్గానికి చెందిన వారు. ఈయన 2022 వేమూరు నియోజక వర్గం బీసీ సంఘం అధ్యక్షుడుగా నియమితులయ్యారు. ప్రజలు సేవ చేయాలని కోరికతో అలాగే బహుజనుల రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలని సంకల్పంతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ భవాజాలంతో అడుగులు వేస్తూ ముందుకు సాగుతూనే పదవి తీసుకున్న దగ్గరి నుండి నియోజక వర్గంలో అన్ని సామాజిక వర్గాలతో సమావేశాలు నిర్వహించారు. వారితో కలిసి కట్టుగా ఉంటూ వారికి సమ్యలు వచ్చినప్పుల్లా చేయగలిగిన సహాయ సహకారాలు చేస్తున్నారు. అయితే ప్రస్తుతం ఒక బీసీ నాయకుడిగా ఎస్సీ, ఎస్టీ, బీసీలు అందరూ ఈ వేమూరు నియోజకవర్గంలో కులాల విభజన ఉండకూడదని కులాల ఐక్యత ఉండాలని కోరుకుంటూ బలహీన వర్గాల ప్రజలకు ఉన్న విద్య ఉద్యోగ రాజకీయంగా రాజ్యాంగ పరంగా ఉన్న రిజర్వేషన్లు అమలు చేయాలని ఆశిస్తున్నారు.

## కేసాని శివకృష్ణ (గౌడ)



కేసాని శివకృష్ణ వేమూరు మండలం పెరవలి గ్రామానికి చెందిన ఈయన తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహ రిస్తూ పార్టీకి సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం తెలుగు యువత వేమూరు నియోజకవర్గ అధ్యక్షులుగా పనిచేస్తూ మాజీ మంత్రి నక్కా ఆనందబాబుకు అందుబాటు లో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు.

## మద్దులూరి మాలకొండయ్య (యాదవ) తెదేపా



ప్రస్తుతం చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జిగా వున్నారు. ఈయనకు పలు విద్యాసంస్థలు ఉన్నాయి. సూళ్లూరు పేట, విజయ వాడలోని ఆర్‌కె ఇంజినీరింగ్ కాలేజిలు కొండయ్యవే. అంతేకాకుండా ఈయనకు హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, వైజాగ్ పలు నగరాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా ఉంది. 2019 తరువాత చీరాల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ఇంచార్జి లేకపోవడంతో గత రెండున్నరేళ్ల క్రితం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు కొండయ్యను చీరాలకు పంపించడం జరిగింది. అప్పటి నుండి చీరాలలో పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ నియోజకవర్గంలో క్యాడర్‌ను నియమించుకుంటూ పార్టీలో, చీరాల నియోజకవర్గంలో తనదైన ముద్ర వేశారు. రానున్న ఎన్నికలలో చీరాల నియోజకవర్గంలో తెలుగుదేశం తరపున పోటీ చేసేది నేనేనని ధీమాతో వున్నారు. ఎందుకంటే చీరాలలో తెలుగుదేశం పార్టీకి ఇంచార్జి లేనప్పుడు చంద్రబాబు ప్రత్యేకంగా చీరాల నియోజకవర్గంలో యాదవ సామాజిక వర్గం ఎక్కువగా ఉందని, మీకు అక్కడ అన్ని విధాలుగా కలిసొస్తుందని చెప్పి పంపించారని చెబుతారు.

## జొన్నాదుల వెంకటేశ్వరరావు (పద్మశాలి)



జొన్నాదుల వెంకటేశ్వరరావు ఐలవరం గ్రామానికి చెందిన పద్మశాలి (బిసి) వర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు. స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించిన నాటి నుండి క్రియాశీలకంగా ఉంటూ గుంటూరు జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. 2015 నుండి 2021 వరకు వైసీపీ పార్టీలో క్రియాశీలకంగా పని చేశారు. ఆ తరువాత తెలుగుదేశం పార్టీలో చేరారు. ప్రస్తుతం ఈయన బాపట్ల జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నారు.

## పాలేటి రామారావు (యాదవ)



వృత్తి రీత్యా డాక్టర్‌గా వున్నారు. ఈయన 1994లో రాజకీయ రంగ ప్రవేశం చేసి రాజకీయ ఉద్దం డుడు కొణిజేటి రోశయ్యపై గెలిచి ఎన్టీఆర్ కేబినెట్‌లో మంత్రిగా పని చేశారు. 1999లో ఎమ్మెల్యేగా గెలిచి కొన్ని పరిణామాల వలన పార్టీలు మారడం జరిగింది. యాదవ సామాజిక వర్గాన్ని తమ గుప్పెట్లో పెట్టుకున్న పాలేటి చీరాల సీటు కోసం గత కొంతకాలంగా ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీలకు అతీతంగా ఈసారి ఎలా అయినా చీరాల అసెంబ్లీ సీట్ పై గెలుపొందాలని దృఢ నిశ్చయంతో ఉన్నారు. డాక్టర్ గా నియోజకవర్గంలో పేదలకు సేవలు అందిస్తున్నారు. అంతే కాకుండా గతంలో మంత్రిగా పనిచేసి ఉండటం ఈయనకు కలిసి వచ్చే అంశం.

## మోపిదేవి రాజీవ్ (అగ్నికుల క్షత్రియ) వైకాపా



రేపల్లె నియోజకవర్గంలో మోపిదేవి వెంకట రమణారావు కుటుంబం అందరికీ సుపరిచితులే. రాజీవ్ తండ్రి మోపిదేవి వెంకటరమణారావు ప్రస్తుతం రాజ్యసభ సభ్యులుగా కొనసాగుతున్నారు. గతంలో రాష్ట్ర మంత్రిగా, ఎమ్మెల్సీగా నియోజకవర్గ ప్రజానీకానికి నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల కష్ట సుఖాలను తెలుసుకోవడంలో మోపిదేవి కుటుంబం ముందంజలో ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు. 40 ఏళ్ల మోపిదేవి రాజకీయ చరిత్రలో అనేక పదవులను అధిరోహించారు. ఎంపీపీ స్థాయి నుంచి భారతదేశ అత్యున్నత సభలో ఒకటైన రాజ్యసభలో సభ్యునిగా బాపట్ల వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో 95% గృహాలను సందర్శించి వారికి ప్రభుత్వం నుండి వస్తున్న పథకాలను వివరించి రాష్ట్రంలోనే గడపగడపకు ప్రోగ్రాం 95 శాతం పూర్తి చేసిన ఘనతలు కూడా మోపిదేవి దక్కించుకున్నారు. కుల సమీకరణలో భాగంగా గౌడ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి ఇంచార్జ్ పదవి కేటాయించారు. అయితే ప్రస్తుతం అధిష్టానం శిరసా వహిస్తానని మోపిదేవి బహిరంగంగానే చెబుతున్నారు. అయితే నియోజకవర్గంలో నాయకులు రాజీవ్ బాబుకు టికెట్ ఆశిస్తున్నారు.

## సజ్జా హేమలత, వైద్యురాలు (దేవాంగ)



వృత్తిరీత్యా డాక్టర్‌గా ఉన్నారు. పొన్నూరులో సజ్జ చంద్రమౌళి హాస్పటల్, చీరాలలో ఉన్న లైఫ్ హాస్పటల్ ఈమకు చెందినవే. ఈమే చీరాల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సజ్జ చంద్రమౌళి కోడలు. సజ్జా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చీరాల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తరపున రాజకీయ రంగ ప్రవేశం చేసి చంద్రబాబు ఆదేశాల మేరకు పొన్నూరు వెళ్లి అక్కడ పోటీ చేసి మున్సిపల్ చైర్మన్‌గా పనిచేసారు. చీరాల నియోజకవర్గం కావడంతో రానున్న ఎన్నికల్లో చేయాలని చీరాలలో పోటీ చేయాలని ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఎందుకంటే తన సామాజికవర్గం నియోజకవర్గంలో అధికంగా ఉండటం, తన మామ సజ్జా చంద్రమౌళి ఎమ్మెల్యేగా పని చేయడం, సజ్జా ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజలతో మమేకమవుతున్నారు. దీంతో పాటు చేరాలని నియోజకవర్గంలో బీసీలు అధికంగా ఉండడంతో సీటు తమకే వస్తుందని ధీమాతో ఉన్నారు.

## రాయన ప్రసాదరావు, మాజీ సర్పంచ్ (గౌడ)



పల్లికోన గ్రామానికి చెందిన రాయన ప్రసాదరావు గౌడ సామాజిక వర్గానికి చెందిన నాయకులు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో చురుగ్గా పనిచేస్తున్న వ్యక్తి. 2009లో పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి వార్డు సభ్యులుగా గెలిచి ఉప సర్పంచ్‌గా పని చేశారు. ఆ తరుణంలో ఎంపీటీసీగా పోటీ చేసి కొద్ది తేడాతో ఓటమిపాలయ్యారు. 2010 నుండి ఇప్పటివరకు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పనిచేస్తున్నారు. 2013లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచిగా అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. పల్లికోన సెంటర్లో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు నిలువెత్తు విగ్రహం ఏర్పాటు చేయడంలో కృషి చేశారు. ప్రస్తుతం రాష్ట్ర తెదేపా బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా, వేమూరు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పనిచేస్తున్నారు.

## మునగపాటి వెంకటేశ్వరరావు (పద్మశాలి)



ఇతను ప్రముఖ వ్యాపారవేత్త. చీరాల నియోజకవర్గంలో కోకోకోలా డిస్ట్రిబ్యూటర్, ఆక్వా వ్యాపారి. ఇతను గతంలో తెలుగుదేశం పార్టీలో చాలా ఉత్సాహంగా పని చేశారు. తర్వాత కాలంలో తెలుగుదేశం పార్టీ తరఫున సీనియర్ పోటీ చేయడంతో కాస్త వెనక్కి తగ్గారు. చీరాల నియోజకవర్గ బీసీ సీటు కావడంతో తను కూడా బీసీ సామాజిక వర్గానికి చెందిన వాడినని తనకు కూడా పార్టీ తరపున అవకాశం కల్పించాలని చీరాల టిడిపి టికెట్ కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఎందుకంటే చీరాలలో చేనేతలు అధికంగా ఉండడమే కాకుండా వ్యాపార పరంగా కూడా సామాజిక వర్గాలతో కలిసి పోవడం ఇతనికి కలిసొచ్చిన అంశం. కాబట్టి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున చంద్రబాబు తనకు చీరాల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తాడని ధీమాతో ఉన్నారు.

## కేసన రామకోటేశ్వరరావు (గౌడ) కాంగ్రెస్



రేపల్లె నియోజకవర్గం నగరం మండలం బెల్లంవారిపాలెం గ్రామానికి చెందిన కేసన రామకోటేశ్వరరావు ప్రస్తుతం హైకోర్టులో ప్రముఖ న్యాయవాది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ. ప్రస్తుతం రేపల్లె కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి సిద్ధం గా ఉన్నారు. నియోజకవర్గానికి సుపరిచితులైన కేసన రామకోటేశ్వ రావు బంధురికంతో పాటు ఇక్కడే విద్యాభ్యాసం కొనసాగించినం దున ఎందరో స్నేహితులు అభిమానులు కూడా ఉన్నారు. ప్రస్తుతం హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టులో కూడా పలు కేసులను వాదించడంలో మన్ననలు పొందారు.



**జిల్లా ప్రజలు ఎప్పుడూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో మాగుంట కుటుంబం జరిపించిన మహా చండీయాగంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి, సతీమణి చందన, మాగుంట అభిమానులు, యాగంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.**

## ప్రజల నుంచి వచ్చే అర్జీలను అధికారులు తక్షణమే పరిష్కరించాలి: కలెక్టర్ పి.రంజిత్ బాషా



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజల నుంచి వచ్చే అర్జీలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. కలెక్టరేట్లోని స్పందన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే న్యాయం చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. గ్రామదర్శిని లో వచ్చిన అర్జీలు ఎక్కువ మొత్తంలో పెండింగ్లో ఉండటంతో అధికారులను ప్రశ్నించారు. అర్జీలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను హెచ్చరించారు. చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తే ప్రజలు సమస్యలతో మరోసారి ఎందుకు వస్తారని అధికారులను ప్రశ్నించారు. ప్రజలు క్షేమంగా ఉండాలంటే అధికారులు నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం వంటివి చేయరాదన్నారు. ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు.

## బాపట్ల జిల్లా పోలీస్ స్పందనకు 56 పిర్యాదులు



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారం కొరకు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పి పి.మహేష్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం 'స్పందన' కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించి వారితో మాట్లాడి వారి యొక్క సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకొని, వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని ఫిర్యాదిదారులకు భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ స్పందన కార్యక్రమంలో స్పందన సెల్ ఇన్స్పెక్టర్ సిహెచ్. సింగయ్య , స్పందన ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్బిఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల వ్యాసరచన పోటీలు



బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు -2024 లో భాగంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ కొప్పోలు శివ కృష్ణ ఆధ్వర్యంలో బాపట్ల పురపాలక సంఘ ఉన్నత పాఠశాల బాపట్ల నందు ఎనిమిది ,తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 60 మంది విద్యార్థులు వ్యాసరచన పోటీలో పాల్గొని తమ ప్రతిభను చాటారు . ఈ పోటీల్లో మొదటి ,రెండు , మూడవ స్థానంలో పొందిన విద్యార్థులకు ఆర్థిక సహకారము అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ బాపట్ల శాఖ మేనేజర్ ఎన్ సురేష్ బాబు ,పాఠశాల విద్యాశాఖ తరఫున జిల్లా సైన్స్ అధికారి ఎం.డి సాదిక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుని రాజశ్రీ పాల్గొన్నారు.

## 28 వ వారంకు చేరుకున్న రాజన్న ప్రసాదం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ ఆహార ధాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ అభిమాని రామరాజు పర్యవేక్షణలో నిర్వహిస్తున్న రాజన్న ప్రసాదం సోమవారంకు 28 వ వారంకు చేరుకొంది. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ పేదలు బాటసారులు, వృద్ధులు 200 మందికి వెజిటబుల్ బిర్యానీ, కలియా, మజ్జిగను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాతపూడి మనోహర్, పిట్ల భల్లారెడ్డి,శ్రీకాంత్ ,ఎట్రా దుర్గారెడ్డి ,శ్రావణ్ , యాసిన్ ,బల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: రానున్న వేసవిలో అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసు రావు అన్నారు. గత శనివారం కర్లపాలెంలో లంక కాల్వ కట్టపై జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన గోసాని సాంబయ్య గృహానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా చైర్మన్ బిఎస్ నారాయణ బట్టు ఆదేశాలతో వారికి తాత్కాలిక గుడారానికి పట్టా, వంట సామాగ్రి, నిత్యవసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా పోలీసు రావు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆపదలో ఉన్న వారికి ప్రభుత్వ సహాయంతో పాటుగా స్వచ్ఛంద సంస్థలు కూడా చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు గంపాల వెంకటరెడ్డి. , ఏకశిరి నరసింహారావు పాల్గొన్నారు.

## రైల్వే ట్రాక్ మరమ్మత్తుల కారణంగా రైళ్లు నిలిపివేత

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: తెనాలి నుండి రేపల్లె వరకు రైల్వే ట్రాక్ మరమ్మత్తుల నిమిత్తం నేటి నుండి మార్చి 11వ తేదీ వరకు కొన్ని రైళ్ల ప్రయాణం రద్దు చేయబడిందని రైల్వే అధికారులు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్నం ఒంటిగంటకు తెనాలి రైల్వే స్టేషన్ నుండి రేపల్లె బయలుదేరే(07786) నెంబర్ గల ట్రైన్,మరియు సాయంత్రం 4:45 కు తెనాలిలో బయలుదేరే(07873) నెంబర్ గల ట్రైన్లు రద్దుచేసి,సర్వీసు నిలుపుదల చేసినట్లు వారు తెలిపారు. ఈ అసౌకర్యాన్ని తెనాలి నుండి వచ్చే ప్రయాణికులు, చినరావూరు,జంపని, వేమూరు,పెనుమర్రు, భట్టిప్రోలు,పల్లికోన రేపల్లె స్టేషన్లకు వచ్చే ప్రయాణికులు గమనించి సహకరించాలని వారు కోరారు.

# సూపర్ సిక్స్ పథకాల ప్రచారంలో దూసుకుపోతున్న టీడీపీ



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం జనసేన పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే సూపర్ సిక్స్ పథకాలను మండలంలోని టిడిపి జనసేన నాయకులు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంతో రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో మండలంలోని ప్రతి గ్రామానికి వెళ్లి, ప్రతి ఇంటికి వెళ్లి పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ వైపు ప్రజలు ఉండేలా మండల నాయకులు ప్రచారం సాగిస్తున్నారు. మండలంలోని టిడిపి నాయకులు అందరూ కలిసి కట్టుగా ఒక ప్రణాళికగా ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు. మండలాన్ని రెండు క్లస్టర్ గా విభజించి గత 20 రోజుల నుండి ఇంటింటికి తిరిగి తెలుగుదేశం జనసేన కూటమి ఇచ్చే పథకాలు వివరించడంలో నాయకులు పై చేయి సాధించారు. ఇలాగే 54 రోజుల్లో జరిగే ఎలక్షన్ దాకా అందరూ నాయకులు,కార్యకర్తలు కలిసి పనిచేస్తే తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ కు మండలంలో భారీ మెజార్టీ వస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. 2019 ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్వల్పంగా 365 ఓట్ల మెజార్టీతో మండలంలో పైసా సాధించింది. ఇప్పుడు జరగబోయే 2024 ఎన్నికలలో ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ కు మండలంలో భారీ మెజార్టీ లక్ష్యంగా తెలుగుదేశం, జనసేన నాయకులు పనిచేస్తున్నారని, మండలంలోని ప్రజానీకం 70 శాతం అనగాని సత్యప్రసాద్ కె మద్దతు ఉంటుందని ఈసారి మండలంలో భారీ మెజార్టీ వస్తుందని ప్రజలు అంటున్నారు. వైసిపి గౌడ సామాజిక వర్గాలే టార్గెట్గా ఆ గ్రామాల్లో చేస్తున్న రాజకీయం, ప్రచారాన్ని గౌడ సామాజిక వర్గం వారు పెద్దగా పట్టించుకోవడం లేదు, 2024 ఎలక్షన్ లో కూడా గౌడ వర్గం మొత్తం అనగాని సత్యప్రసాద్ వైపే ఉంది అధిక మెజార్టీతో గెలిపించటం ఖాయం అని ప్రజలు అంటున్నారు.

## ఉపాధి పనులకు భూమి పూజ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలోని విఠలేశ్వర స్వామి దేవస్థానం కాలనీకి చెందిన దేవుని మాన్యంలో పిడబ్ల్యుడి కాలువ కట్ట ప్రక్కన, ఉపాధి హామీ పథకం పనులు కొరకు ఇం కుదు గుంట త్రవ్వటకు మంగళవారం భూమి పూజ నిర్వహించి,మార్కింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారా రవికిరణమయి చన్నయ్య,భట్టిప్రోలు మండల ఎండిఓ జేబీవీ మల్లికార్జున రావు,స్థానిక 1వ వార్డు మెంబర్ కొలుసు శ్రీనివాసరావు,రెండో వార్డ్ మెంబర్ కట్టా నాగరాజు మరియు ఎంజీఎన్ఆర్ఇఎస్ అధికారులు,జేఈ సుధాకర్,ఫీల్డ్ అసిస్టెంట్ పిల్లి అనిల్ మరియు స్థానికులు పాల్గొన్నారు.

## నేడే టైలర్స్ డే



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఎంతోమంది దర్జిలకు ఉపాధి కల్పించి, మార్గదర్శకులుగా నిలిచిన కుట్టుమిషన్ సృష్టికర్త ఇలియాస్ హెూ జన్మదినాన్ని పురస్కరించుకు ని ఈనెల 28వ తేదీ టైలర్స్ డే ను జం'పనున్నట్లు మండల టైలర్స్ సంఘం అధ్య క్షులు మహమ్మద్ ఇస్మాయిల్ మంగళ వారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం మండల పరిధి లోని టైలర్ ఆధ్వర్యంలో సమావేశము నిర్వహించి,ఇలియాస్ హెూ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో వేల్పూరి నాగేశ్వరరావు,పరిశ నాగేశ్వరరావు, నాగిశెట్టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## గంటా రమణయ్యను కలిసిన మాజీ ఎంపీపీ



పామూరు, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రముఖ రియల్టర్ గంటా రమణయ్యను మండల మాజీ ఎంపీపీ గుంటుపల్లి దశరధ రాములు భేటీ అయ్యారు. మండలంలోని వగ్గంపల్లి గ్రామంలోని గంటా రమణయ్య క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలు సుదీర్ఘంగా చర్చించారు. మాజీ ఎంపీపీ గుంటుపల్లి దశరధ్ రాములు గంటా రమణయ్య క్యాంపు కార్యాలయానికి రావడంతో శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ సమీకరణాలపై సుదీర్ఘంగా గంటా రమణయ్యతో క్యాంపు కార్యాలయంలో చర్చించారు.

## సిద్ధం సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్



బాపట్ల, మేజర్‌న్యూస్: మార్చి 3న బాపట్ల జిల్లాలోని అద్దంకి నియోజకవర్గంలోని కొరిశపాడు మండలం పిచ్చికలగుడిపాడు గ్రామంలో జరగనున్న సిద్ధం సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరు కానున్న నేపథ్యంలో సభాస్థలి ప్రాంగణాన్ని, పార్కింగ్ ప్రదేశాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఫిబ్రవరి 26న సోమవారం స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసినారు. జిల్లా ఎస్పీ సభాస్థలి, పార్కింగ్ ప్రదేశాలకు అనువుగా ఉండే ప్రదేశాలను పరిశీలించారు. సిద్ధం సభకు వచ్చే ప్రజలకు, గుంటూరు వైపు, ఒంగోలు వైపు, హైదరాబాద్ వైపు నుంచి వెళ్ళు, వచ్చు ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవలసిన చర్యల గురించి, బందోబస్తు విధులు నిర్వహించడానికి వచ్చే పోలీస్ అధికారులు, సిబ్బందికి వసతి సౌకర్యాలు కల్పించడం గురించి అధికారులకు పలు సూచనలు తెలియజేసినారు. అనంతరం పార్కింగ్ కు అనువైన ప్రదేశాలను పరిశీలించి పార్కింగ్ కు అనువుగా సిద్ధం చేయాలని తక్షణమే పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ తో పాటు చీరాల డిఎస్పీ ఎస్.ప్రసాద్ రావు , ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.మల్లికార్జునరావు , అద్దంకి రూరల్ సీఐ ఏ.శివరామకృష్ణారెడ్డి , అద్దంకి టౌన్ సిఐ పి.కృష్ణయ్య , సంతమాగులూరు సీఐ కె.నరసింహారావు , మార్టూరు సర్కిల్ సిఐ సి.సీతారామయ్య , మార్టూరు సిఐ ఎస్.వి.రాజశేఖర్ రెడ్డి , చీరాల రూరల్ సీఐ ఎన్.సత్యనారాయణ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై యువతకు అవగాహన అవసరం



రేపల్లె, మేజర్‌న్యూస్: మానవ సమాజంలో ఓటు హక్కు ప్రముఖ పాత్ర పోషిస్తుందని విజ్ఞాన్ వోకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సాజిద్ పాష తెలిపారు. పట్టణంలోని విజ్ఞాన్ ఒకేషనల్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన ఓటు నమోదు అవగాహన సదస్సు లో ఆయన మాట్లాడుతూ ఓటును వేసే ముందు ప్రలోభాలకులొంగరాదని ఓటు అమ్యూలమై నదని తెలిపారు. నగదు మద్యం, ప్రలోభాలకు లొంగకుండా ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అప్పుడే నిజాయితీ, సామర్థ్యం గల నాయకులను ఎన్నకుంటాం అని అన్నారు. అహమ్మదీయ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ సెక్రెటరీ సయ్యద్ తాహెర్ అహ్మద్ మాట్లాడుతూ ఓటు నమోదు. అవగాహన సదస్సులో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని చెప్పారు. యువత తప్పనిసరిగా ఓటు వేయాలని ప్రజలే పాలకులు ప్రజాస్వా మ్యంలో పాలకులను ఎన్నుకుని చట్ట సభలకు పంపే అవకాశం ప్రజలకు ఉందని అందరూ కుల, మతాలకు అతీ తంగా ఓటు వేయాలని సూచించారు. మెరుగైన సమాజం, దేశ భవి ష్యత్తు కోసం అందరూ ఓటు హక్కు వినియో గించుకునేలా విద్యార్థులు అవగాహన కల్పించాలని కోరారు. ఓటు విలువైనది పోలింగ్ శాతం పెంచాలి. ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటు విలువైనదే. ఒక్కో సందర్భంలో ఒక్క ఓటే గెలుపు, ఓటములను నిర్ణయించే శక్తి ఉంటుంది. అందరూ ఓటు హక్కు వినియోగించుకున్నప్పుడే రాష్ట్రం, దేశాన్ని అభివృద్ధి చేయగల నాయకు లను ఎన్నుకోగలం. యువత బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకుని, ప్రజాస్వా మ్యంలో స్ఫూర్తిని కాపాడాలని విద్యావంతులు ప్రజలకు ఓటు విలువను తెలియజేసి ఎన్ని కల్లో పోలింగ్ శాతం పెంచే విధంగా కృషి చేయాలని అన్నారు.

## అధికారి వేదింపుల పై విచారణ చేసి విముక్తి కలిగించండి



బాపట్ల మేజర్ న్యూస్ చీరాల డివిజన్ బాపట్ల జిల్లా వేటపాలెం ప్రాథమిక ఆరోగ్య సిబ్బందిని వేధింపులకు గురి చేస్తున్న డాక్టర్ బాలరాజు పై వెంటనే చర్యలు తీసుకోవాలి ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం ఆంధ్రప్రదేశ్( ఐఎన్టియుసి -3194) ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, డి ఎం హెచ్ ఓ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు శేషుబాబు మాట్లాడుతూ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ కె. బాలరాజు సంవత్సర కాలం నుండి మానసిక వేధింపులకు గురి చేస్తున్న విషయం పలుమార్లు డి ఎం హెచ్ ఓ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ తెలిపామన్నారు. ఆమె అనేకమార్లు వేటపాలెం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ చేసి అతని పద్ధతి మార్చుకోవాలని ఎన్ని సార్లు చెప్పినా అతని పద్ధతి మార్చుకోలేదు. డాక్టర్ కె. బాలరాజు సిబ్బంది అయినా మహి ళా ఉద్యోగులను తన మాటలతో, చేష్టలతో, అసభ్యకర పదజాలంతో వేధింపులకు గురిచేసి ఇబ్బందులు పెడుతున్నారు. కొందరు మహిళా సిబ్బంది వేధింపులు తట్టుకోలేక ఉద్యోగాల కు రాజీనామా చేసే విధంగా ప్రవర్తిస్తున్నారు. కావున డాక్టర్ కే.బాలరాజు పై లోగోడ ఇచ్చిన అనేక ఫిర్యాదులు, డి ఐ ఓ పి హెచ్ డి కి వచ్చి సిబ్బంది యొక్క ఫిర్యాదు తీసుకున్న ఎం క్వయిరీ రిపోర్టు వెంటనే బయటపెట్టి డాక్టర్ కె. బాలరాజును తగు శాఖా పరమైన చర్యలు తీసుకుని సిబ్బందిని అతని భారి నుండి రక్షించి వారి విధులను సక్రమంగా నిర్వర్తించుటకు తగిన వాతావరణాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కల్పించవలసిందిగా ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం తరపున డీ ఎం హెచ్ ఓ డాక్టర్ ఎస్. విజయమ్మకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. శేషుబాబు, కె.పి. దాస్, ఎన్ రవి, గురవమ్మ, మార్తమ్మ, మాధురి, పిచ్చయ్య ,జి వి ఎన్ ప్రసాద్, ఆశాలు, ఏఎన్ఎంలు, ఎంఎల్పీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్య కేంద్రం ప్రారంభం



బాపట్ల,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని,పటేల్ నగర్ 1-లైన్ నందు,ఆర్టిఓ ఆఫీస్ ఎదురుగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ వారి సౌజన్యంతో అసోసియేషన్ ఫర్ వెల్ఫేర్ యాక్టివ్ రూరల్ డెవలప్మెంట్(అవార్డు) స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేంద్ర పరిధిలో బాపట్ల రూరల్, కర్లపాలెం, కారంచేడు ఈ మూడు మండలాల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,దీనిలో భాగంగా మంగళవారం బాపట్ల జిల్లా ఎ ల్ డి ఎం -శివశంకర్ మాట్లాడుతూ బ్యాంకింగ్ లావాదేవీలు గురించి, డిజిటల్ బ్యాంకింగ్ గురించి, సైబర్ నేరాలు గురించి, ఇన్సూరెన్స్ స్కీమ్స్ గురించి, మరియు పెన్షన్ స్కీం గురించి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకింగ్ అంబుడ్స్ మన్ సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పినారు, అలాగే అవార్డు సంస్థ సీఈవో ఎం. రమణయ్య మాట్లాడుతూ గ్రామస్థాయిలో బ్యాంకింగ్ సేవలు గురించి, బ్యాంకింగ్ వ్యవస్థ అందించే ప్రత్యేక పథకాల పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు, కావున ఈ మూడు మండలాల్లో గ్రామీణ ప్రజలు ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల యొక్క సేవలు వినియోగించుకోవాలి అని యూనియన్ బ్యాంక్ మేనేజర్ బాపట్ల భరతీష్ చెప్పడం జరిగింది. ఈ సి ఎ ఫ్ ఎ ల్ సెంటర్లు కచ్చితంగా బ్యాంకులకు అదనపు బలంగా ఉంటుందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ఇమ్రాన్ మహమ్మద్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు మేనేజర్ జితేంద్ర ,బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ రవీంద్రలతోపాటు, అవార్డు సంస్థ కోఆర్డినేటర్ రాజశేఖర్ , పొన్నూరు, రేపల్లె ,అమృతలూరు, పర్చూరు సి ఎఫ్ ఎల్ కేంద్రాలకు చెందిన కౌన్సిలర్లు మరియు ఇతర ప్రజానీకం పాల్గొనడం జరిగింది.

# గుళ్లపల్లి లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ తో హెూరెత్తించిన టీడీపీ



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో మండలంలో మంగళవారం గుళ్ల పల్లి గ్రామంలో మూడో రోజు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని టిడిపి జనసేన నాయకులు కలిసి నిర్వహించారు. బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు ఉప్పాల సాంబశివరావు ఆధ్వర్యంలో గుళ్ల పల్లి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ గౌడ పాలెం లో జరిగింది. ఈ కార్యక్రమానికి గౌడ సామాజిక వర్గానికి చెందిన పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైసిపి నియోజకవర్గంలో సమన్వయకర్తలుగా ఎంతమందిని మార్చిన మా ఓటు సైకిల్ గుర్తుకే, జై అనగాని, జై జై అనగాని అనే నినాదాలతో గ్రామ వీధుల్లో మహిళలు హెూరెత్తించారు. గ్రామంలోని గౌడ పెద్దలుకు,మహిళలు కు తెలుగుదేశం పార్టీ పై, ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ పై ఉన్న అభిమానం చూసి ప్రచారానికి వచ్చిన మండల నాయకులు ఆశ్చర్య పోయేలా గ్రామ ప్రజలు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంతో గౌడ సామాజిక వర్గానికి చెందిన వారు అంతా వైసీపీకి వెళ్లారు అనే ప్రచారానికి తెరపడినట్లు అయింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాత ఏడుకొండలు, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమారస్వామి, కేసన రామకృష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షులు కాటూరి నాగేశ్వరరావు, మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పృథ్వి, క్లస్టర్ ఇన్చార్జులు ఎం ఆర్ కే మూర్తి, ఉయ్యూరు శివకృష్ణ, బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి వి శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, వంగర చక్రవర్తి, బట్టు సుధాకర్, మాచర్ల బ్రహ్మం బాబు, శ్రీనివాసరావు, తాతా సీతయ్య, పేరం శంకర బాబు, నాగుల పున్నారావు, వీరంకి వెంకట శివ, రావూరి అప్పయ్య, మొర్ల సీతారామయ్య గౌడ్, కాటూరి ఏడుకొండలు, కాటూరి తిరుపతిరావు, ఆకురాతి శ్రీని వాస రావు, ప్రేమ్ చందు, ఈ ఊరి దుర్గాప్రసాద్, కం దుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాస రావు, అక్కల రామ సుబ్బారెడ్డి, అన్నపరెడ్డి సాంబశివ రావు, లంకెలశెట్టి గోపి, గాదే సాంబశివరావు, వేము మోహన్ బాబు, వే ము సోమయ్య, బడుగు ఫణి, బి సుబ్బారావు, గుమ్మడి రాజేష్, ఈ ఊరి కృష్ణారావు, రమణ మాస్టర్ పాల్గొన్నారు.

## ఆంగ్లేయులకు సింహ స్వప్నం ఆజాద్



బాపట్ల, మేజర్‌న్యూస్: బ్రిటిష్ వారి గుండెల్లో నిద్రించి, వారికి సింహ స్వప్నం గా మారారు చంద్రశేఖర్ ఆజాద్. భారత స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న తొలి సాయిధ పోరాట యోధుడు ఆయన. లాలా లజపతి రాయ్ మృతికి కారణమైన ఆంగ్లేయ అధికారులపై ప్రతీకారం తీర్చుకొని, భారతీయుల సత్తా చాటారు ఆజాద్. ఆయన త్యాగం నిరుపమానమైనది. ఆయన రుణం మనం ఎన్నటికీ తీర్చుకోలేనిది. ఆంగ్లేయుల చేతికి చిక్క కూడదనే ఆలోచనతో, చివరకు బ్రిటిష్ పోలీసులు చుట్టుముట్టగా తనను తాను పిస్టోల్ తో కాల్చుకొని, అమరుడయ్యారు ఆజాద్. నేటి యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధికి పాటుపడాలి. చంద్రశేఖర్ ఆజాద్ 93వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో మండల కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, న్యాయవాదులు జమ్మద్ భాష, వై భాస్కర్ గౌడ్, టీ భాస్కర్ రావు , నర్రా సాంబు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అమ్మవారిని ప్రత్యేక పూజలు



బాపట్లటౌన్,మేజర్‌న్యూస్: విశ్వహిందూ పరిషత్ సత్సంగ మహిళ ప్రముఖ్ బండ్రెడ్డి రజిని ఆధ్వర్యంలో బాపట్ల పట్టణం రామకృష్ణాపురం ఒకటో వార్డు మహాలక్ష్మి అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో మణిద్వీప వర్ణన, లలితా చాలీసా నిర్వహించి ముత్తయిదువులకు పండు తాంబూలం,తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యవర్గ సభ్యులు సింగారావు, విజయ, మహాలక్ష్మి అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీక్రెట్ స్టైల్ నూతన ప్రారంభోత్సవం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం, రథం బజార్ లోని కన్యకాపరమేశ్వరి కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన సీక్రెట్ స్టైల్ దుకాణాన్ని ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ అన్నం.సతీష్ ప్రభాకర్ ఈ కార్యక్రమంలో నరాల శెట్టి ప్రకాష్ ,గంట నవీన్, డాక్టర్ శ్రీనివాసరావు, తిరువీధుల శంకర్ ప్రసాద్, బాపట్ల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కి వెల్లువెత్తిన అభినందన,శుభాకాంక్షలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రానున్న 2024 సార్వత్రిక ఎన్నికలలో భాగంగా తొలివిడతగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల జాబితాలోరాష్ట్ర మాజీ మంత్రి,తెలుగుదేశం పార్టీ ప్యోలిట్ బ్యూరో సభ్యులు నక్క ఆనందబాబు ను ఎంపిక చేస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన నేపథ్యంలో ఆనందబాబు ను అభినందిస్తూ నియోజకవర్గ పరిధి లోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీమంత్రి కి చెందిన క్యాంపు కార్యాలయానికి క్యూ కట్టారు. ఈ సందర్భంగా భట్టిప్రోలు మండల పార్టీ మాజీ కన్వీనర్ యర్రంశెట్టి కరుణశ్రీనివాసరావు, వేమూరు మండల పార్టీ అధ్యక్షులు దండే సుబ్బారావు, అత్తలూరి బాలకృష్ణ,అత్తలూరి శంకర్,ధూళిపూడి కృష్ణ, బండారు సూరిబాబు తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆనందబాబును శాలువాలతో సత్కరించి,పుష్ప గుచ్ఛాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుండి ఎన్నికలు పూర్తయ్యే వరకు అవిరళ కృషిచేసి ఆనందబాబు విజయానికి పాటుపడతామన్నారు.

## వైసిపీ నుండి టిడిపిలోకి 140మంది చేరిక



బాపట్ల, మేజర్‌న్యూస్: వైసిపీ అరాచక పాలన నచ్చక నేడు పిట్టలవానిపాలెం మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పిట్టలవానిపాలెం మండల అధ్యక్షులు ఎం. డి ఆఫ్జల్, గ్రామపార్టీ ప్రెసిడెంట్ రజాక్, ఫెడ్రిక్, సాగర్, బెజ్జం రమేష్ ఆధ్వర్యంలో కత్తివారిమాలపల్లి 40మంది, హరిజనవాడ 30మంది, ముస్లింలు 70మంది బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన ఉమ్మడి ఎం. ఎల్. ఏ అభ్యర్థి శ్రీ వేగేశన నరేంద్ర వర్మ గారి చేతులు మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో వెంకటపతి రాజు, శ్రీధర్ వర్మ, సాంబమూర్తి రాజు, సోహెల్, జునేద్, చందాని, బాజీ,సౌపాటి గ్లోరీ ఆనియట్ తదితరులు పాల్గొన్నారు.

## యస్ఐ ప్రేమ్‌కుమార్‌ను కలిసిన జనసేన నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల స్థానిక పోలీసుస్టేషన్ యస్ఐగా భాధ్యతలు చేపట్టిన యస్ఐ జి.ప్రేమ్ కుమార్‌ను మండల జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. మంగళవారం స్థానిక పోలీసుస్టేషనులో యస్ఐను జనసేన నాయకులు కలిసి శాలువాతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించి గ్రామాల్లో ఎటువంటి వివాదాలకు ఘర్షణలకు తావులేకుండా శాంతియుతంగా కలిసిమెలసి ఉండి పోలీసు వారికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యస్ఐ ప్రేమ్ కుమార్‌ను కలిసిన వారిలో మండల జనసేన అధ్యక్షుడు జానపాటి రాజశేఖర్, నాయకులు వి.సుబ్బరాయుడు, ఊసా శ్రీను, పోర్ల రాంబాబు, మురళియాదవ్, సంగిశెట్టి సాయి తదితరులు ఉన్నారు.

## ప్రజారోగ్యం లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిజిపేట యంపిటిసి మితికాల ప్రభావతి గురవయ్య అన్నారు. మంగళవారం రెండవవిడత జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం మండలంలోని డిజిపేట సచివాలయం పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారులు పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించగా ప్రజాప్రతినిధులు అధికారులు మందులు అందజేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని గ్రామాలలో వైద్యబృందాన్ని అందుబాటులో ఉంచి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నట్లు అదేవిధంగా మంచి పోషకపదార్థాలు కలిగిన ఆకుకూరలు పిండి పదార్థాలు శక్తివంతమైన ఆహారాన్ని తీసుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలని అదేవిధంగా పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ జి.కృష్ణయ్య, యంపిటిసి మితికాల ప్రభావతి గురవయ్య, సర్పంచ్ సుదర్శన్, ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ హెూమద్యుతి, సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## పోలియో రహిత దేశంగా తీర్చిదిద్దాలి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్:జిల్లా లోని సున్నా నుండి 5 సంవత్సరాలు లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించి పోలియో రహిత దేశంగా తీర్చిదిద్దెందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషా పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మార్చి 3 న పోలియో ఆదివారం నిర్వహించే విషయం గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలియో రహిత భారతదేశం గా తీర్చిదిద్దే క్రమంలో జిల్లా లోని సున్నా నుండి 5 సంవత్సరాలు లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి, పిల్లలకు రక్షణ కల్పించాలన్నారు. పోలియో ఎప్పటికి పిల్లలు దరి చేరకుండా పూర్తి రక్షణ గా తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలన్నారు. పిల్లల ఆరోగ్యకర భవిష్యత్ కు పునాదిగా పోలియో చుక్కలు వేయించాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మార్చి 3 ను పోలియో ఆదివారం గా గుర్తించి, పోలియో చుక్కలు వేయించుకునే విధంగా అందరినీ చైతన్యం చేయవలసిన అవసరం ఉందన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖధికారి విజయలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న స్వచ్ఛ సంకల్పం అమలులోపేటేరుకు అవార్డ్



రేపల్లె, మేజర్‌న్యూస్: జగనన్న స్వచ్ఛ సంకల్పం అమలు కార్యక్రమంలో భాగంగా పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపినందుకు గాను పేటేరు పంచాయతీ జగనన్న స్వచ్ఛ సంకల్పం అవార్డును మంగళవారం గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి అందుకున్నారు ఉమ్మడి గుంటూరు జిల్లా జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ఉన్నతాధికారుల చేతుల మీదుగా అవార్డును తీసుకున్నారు ఈ సందర్భంగా సర్పంచ్ వసుమతి మాట్లాడుతూ గుంటూరు జిల్లాలోని గ్రామపంచాయతీలలో రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశముల ప్రకారం జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం నిర్వహించబడిందని ఈ కార్యక్రమంలో సమర్థవంతంగా అమలు చేయుటకు జిల్లా ప్రజా పరిషత్ ఐటీసీ వారి ఆధ్వర్యంలో ఎన్జీవో సంస్థలు గ్రామాలలో శిక్షణను ఐఈసీ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహనతో పాటు స్వచ్ఛ గ్రామాలుగా అభివృద్ధి చేయుటకు ఎం ఓ యు ప్రకారం సంయుక్తముగా కృషి చేయబడుతున్నదని. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు సహకారంతో పంచాయతీలు ఏళ్ల తరబడి పరిష్కారం కాకుండా ఉన్న పలు సమస్యలను పరిష్కారం చేశామని తెలిపారు. వేసవి కాలం ను దృష్టిలో ఉంచుకుని మంచినీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికలను సిద్ధం చేసుకుని వాటిని అమలుపరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి పంచాయతీ కార్యదర్శి దాసరి పుష్ప కుమారి సిబ్బంది వాలంటీర్లు గ్రామంలోని వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంతగానో కృషి చేశారని వారందరికీ గ్రామ పంచాయతి తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని సర్పంచ్ తెలిపారు.

## సహాయ పౌర సంబంధాల అధికారిగా ఏవీఎస్ రవీంద్రబాబు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా సహాయ పౌర సంబంధాల అధికారిగా ఏవీఎస్ రవీంద్ర బాబు బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ భాషను మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం పదవి బాధ్యతలు చేపట్టారు.



# మహాశివరాత్రి ఉత్సవాలకు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేద్దాం

### - సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, చైర్మన్ సుబ్బారావు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్ం త్రిపురాంతకంలో స్వయం భుగావెలసిన శ్రీ పార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి మహాశివరాత్రి మహెూత్సవం మార్చి 8న జరగనున్న మహెూత్సవానికి స్వామిని దర్శించ వచ్చిన భక్తులకు అన్ని శాఖల సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు సవ్యంగా నిర్వహిస్తామని మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు వెంకట సుబ్బారావు చెన్నకేశవరెడ్డిలు తెలిపారు. 8వ తేదీన జరిగిన మహాశివరాత్రి మహెూత్సవ సందర్భంగా బాలా త్రిపుర సుందరి దేవి ఆలయ సముదాయంలో శివరాత్రి ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమీక్ష సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా అన్ని శాఖల ప్రభుత్వ అధికారుల భక్తులకు కల్పించే సౌకర్యాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారి స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ నాగేశ్వరావు నాయక్ మాట్లాడుతూ ఈ మహెూత్సవానికి వచ్చే భక్తులకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి భక్తులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యపరమైన ఇబ్బందులు లేకుండా మందులు పంపిణీ చేస్తావని ఆయన అన్నారు. ఆర్డబ్ల్యూస్ అధికారి హనుమ మాట్లాడుతూ 8,9,10వ తేదీ వరకు జరిగే మహాశివరాత్రి మహెూత్సవాలకు వచ్చే భక్తులకు తాగునీరు సౌకర్యాన్ని కల్పిస్తామని ఆయన అన్నారు. స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ ఉన్న వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఈ శివ క్షేత్రంలో స్వయంభూగా వెలసిన శ్రీ పార్వతి సమేత త్రిపురాంతకేశ్వరస్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తులకు తాగునీటితోపాటు మజ్జిగ ప్యాకెట్లు కూడా అందించే ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు ఎలాంటి అంటూ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తగా సున్నం బ్లీచింగ్ వంటివి తల్లి శాని టేషన్ చేస్తామని గ్రామ పంచాయతీలోని సిబ్బందితో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో భక్తులకు ఎలాంటి ఆరోగ్యపరమైన ఇబ్బం దులు కలగకుండా సహాయచర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. విద్యుత్ శాఖ ఏఈ మాట్లాడుతూ త్రిపురాంతకం గ్రామం నుండి కొండపైన దేవాలయం వరకు అక్కడ నుండి శ్రీమద్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయం వరకు దారి పొడవునాఎల్ఈడి బల్బులు వెలిగేందుకు తమ వంతు సక్రమంగా పనిచేస్తామని అవసరమైన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. వినుకొండ మార్కాపురం ఆర్టీసీ డిపోల అధికారులు మాట్లాడుతూ ఈ మూడు రోజులు పాటు వచ్చే భక్తుల కోసం వినుకొండ డిపో నుండి ఎర్రగొండపాలెం నుండి త్రిపురాంతకం వరకు రెండు ప్రత్యేక షటిల్ సర్వీసులు నడుపుతామని. బస్సులు పార్కింగ్ చేసుకునేందుకు అవసరమైన స్థలాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. స్వామి దర్శనం కోసం వచ్చేభక్తులు వృద్ధులు. సామాన్యులకు నాలుగు చిన్న బస్సులను ఏర్పాటు చేయనున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి చెన్నకేశవరెడ్డి అన్నారు. స్థానిక ఎస్సై సాంబశివయ్య మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తుల వాహనాలరాకపోకులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించేందుకు 300 మందికి పైగా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరుతూ ఉన్నత అధికారులకు తెలిపామని అందుకు ఒక డిఎస్పి ముగ్గురు సీఐలు 11 మంది ఎస్సైలు మిగిలిన వారు మహిళా పోలీసులు. పోలీసులు భద్రత నిర్వహణ చేసే విధంగా ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు మాజీ ఎంపిపి ఆంజనేయ రెడ్డి రెడ్డి మాట్లాడుతూ యాలయానికి వచ్చే భక్తులకు ప్రధానంగా నాగర్జున సాగర్ ప్రధాన కాలువ వంతెన వద్ద భక్తులు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు చేయాలని వచ్చే పోయే వాహనాలకు రద్దీ లేకుండ బ్రిడ్జి మధ్యలో భారీ కేడ్లను ఏర్పాటు చేయాలని ప్రతి ఏడాది సాగర కాలువకు శివరాత్రి సందర్భంగా సాగర్ నీరు సరఫరా చేసేవారని ఏ విధంగా ఈ ఏడాది కూడా నీటి సరఫరా చేయాలని ఆంజనేయ రెడ్డి త్వరగా అందుకు సాగర్ అధికారి ఏఈఈ నీలిమ మాట్లాడుతూ కోటప్పకొండ వరకు మాత్రమే నీటి సరఫరా జరిగే విధంగా ప్రభుత్వ అనుమతి ఇచ్చిందని త్రిపురాంతకం నకు నీటి సరఫరా చేసే అవకాశం లేదని ఆమె అన్నారు. దేవస్థానం పాలకమండలి అధ్యక్షుడు వెంకట సుబ్బారావు మాట్లాడుతూ పుల్లలచెరువు, ఎర్రగొండపాలెం నుండి వచ్చే భక్తులకు ఎర్రగొండపాలెం నుండి త్రిపురాంతకం రావాలంటే రహదారి సక్రమంగా లేనందున వాహనాలపై వచ్చే భక్తులకు అసూకరంగా ఉందని అందుకు ఆర్ అండ్ బి శాఖ అధికారులు రహదారిలోని గుంటలు పూడ్చి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అన్నారు. అన్ని శాఖల అధికారులు స్థానిక నాయకులు ప్రజలు భక్తులు సహకరిస్తే ఈ మహాశివరాత్రి మహెూత్సవానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ మహెూత్సవాన్ని విజయవంతంగా నిర్వహిస్తామని అధికారులంతా ఇచ్చిన హామీకి ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ ఈ గొప్ప క్షేత్రంలో భక్తులు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అందరు సహకారం తీసుకొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులతో పాటు స్థానిక పాలకమండలి సభ్యులు, దేవస్థానం సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## కేంద్రం నిధులతోనే ఏపిలో సంక్షేమ పథకాలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలుకు ఎక్కువ శాతం నిధులు కేంద్ర ప్రభుత్వానివి అయినప్పటికీ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ఊసే లేకపోవడం చాలా విడ్డూరంగా ఉందని మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్, రాజా శ్రీకాంత్ కో కన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్‌లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని రాష్ట్రాలలో ప్రజా పోరు యాత్ర ప్రారంభించడం జరిగిందన్నారు. అందులో భాగంగా తర్లుపాడు మండలంలోని సీతా నాగులవరం, సూరేపల్లి, కేతగుడిపి, బుడ్డపల్లి, తుమ్మలచెరువు,తర్లుపాడు గ్రామాలలో మండల బిజెపి అధ్యక్షుడు గాయం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పోరు యాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ రాజా శ్రీకాంత్, కో కన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ప్రధానమంత్రి పదవి చేపట్టిన అనంతరం దేశంలోని ప్రజలందరూ అన్ని విధాల అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గఅసెంబ్లీకార్య నిర్వాకుడు,పివి.కృష్ణారావు, తర్లుపాడు మండల అధ్యక్షులు గాయం లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, జవాజి , నాగేశ్వరరావు, షేక్ బాషా, మేకలచందు,ప్రజలు పాల్గొన్నారు.

## మార్చి 3న పల్స్ పోలియో చుక్కలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో 0-5 సంవత్సరాలలోపు పిల్లలందరికి వచ్చెనెల 3వ తేది పల్స్ పోలియో చుక్కలు వేయనున్నట్లు వైద్యఆరోగ్య శాఖాధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆశ మరియూ అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ, అవగాహన సదస్సు నిర్వహించారు. గిద్దలూరు పట్టణంలో మొత్తం 26 పోలియో కేంద్రాలు ఏర్పటు చేసినట్లు, 3863 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నట్లు అధికారులు తెలిపారు. సచివాలయం, ఆర్టీసీ బస్టాండ్, రైల్వేస్టేషన్, ముఖ్య కూడళ్లు, పట్టణ ఆరోగ్య కేంద్రం, మొదలగు ముఖ్యమైన పోలియో కేంద్రాలుగా సూచించారు.
కార్యక్రమంలో అర్బన్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ మహబూబ్ షరీఫ్, డాక్టర్ భార్గవ్ రెడ్డి, కె.ఎస్.పల్లి వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ రెడ్డి, సూపర్‌వైజర్ సుధారాణి, రాజేశ్వరి, మల్లికార్జున, ఐ.సి.డి.ఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, ఏ.ఎన్.ఎం.లు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయలని కోరారు.

## మండల రెవెన్యూ అధికారులు ఇచ్చిన భూములను సందర్శన



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని త్రిపురాంతకం గ్రామపంచాయతీ పరిధిలో గల నాగార్జునసాగర్ కాలువ భాగంలో గల రెవెన్యూ భూమిని స్థానిక రెవెన్యూ శాఖ అధికారులు అసైన్మెంట్ కమిటీ తీర్మానం లేకుండా గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా ఇష్టం వచ్చినట్లు ఎక్కడి నుంచో వచ్చిన వారికి పట్టాలిచ్చారని ఆ భూములు స్థానికంగా ఉన్న రైతుల పశువుల బీడుకు ఉండగా రెవెన్యూ వారు డబ్బు తీసుకొని పట్టాలిస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి సబ్ కలెక్టర్ రాహుల్ మీనాకు ఫిర్యాదు చేయగా స్పందించిన సబ్ కలెక్టర్ రాహుల్ మీనా భూముల వద్దకు వెళ్లి సందర్శించారు. ఈ విషయమై ఎవరు పడితే వారు అక్రమంగా భూములు సాగు చేసుకోవడం రెవెన్యూ వారు డబ్బు తీసుకొని పట్టాలి ఇవ్వడం వంటి చర్యలు చట్టబద్ధం కాదని అది సంబంధించిన పూర్తి వివరాలు తమకు నివేదిక పంపాలని స్థానిక తాసిల్దార్ ఆర్ ఐ వీఆర్వోలను ఆదేశించారు ఈ విషయం తెలుసుకున్న స్థానిక రైతులంతా భూములు సందర్శించ వచ్చిన సబ్ కలెక్టర్ రాహుల్ మీనా వద్దకు వచ్చి తమ సమస్యలు వారికి చెప్పుకున్నారు. వీరి వెంట తహసిల్దార్ రామకృష్ణ, వరప్రసాద్, ముకుంద, హరి, విఆర్ఓ శివలింగయ్య, సర్వేయర్ గురువయ్య తదితరులు ఉన్నారు.

## యాదవ అభ్యర్థికి అవకాశం కల్పించండి - శ్రీనివాసులు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ యాదవ అభ్యర్థికి అవకాశం కల్పించాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జే.ఏ.సీ వ్యవస్థాపక అధ్యక్షుడు మిరియం శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం పార్టీకి ఆవిర్భావం నుండి వెన్ను దన్నుగా ఉన్నా యాదవులకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మూడు అసెంబ్లీ స్థానాలు, ఒంగోలు పార్లమెంటు స్థానాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కనిగిరి, కందుకూరు నియోజకవర్గాల నుంచి యాదవులకు అవకాశం కల్పిస్తే తెలుగుదేశం పార్టీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన యాదవ కులం అని అలాంటి కులానికి తెలుగుదేశం పార్టీ తీవ్ర అన్యాయం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యాదవ జనాభా దామాషా ప్రకారం మూడు సీట్లు తప్పనిసరిగా కేటాయించాలని లేని యెడల భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో బలమైన బీసీ అభ్యర్థుల నిలబెట్టి యాదవుల సత్తా చాటుతామని తెలిపారు. గత ఎన్నికల్లో కూడా జిల్లాలో యాదవులకు ఒక్క సీటు కూడా కేటాయించకుండా అవమానపరిచారని ఇప్పుడు కూడా అదే జరిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు.

## జాతీయ స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నందు ఈనెల 18వ తేదీన కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం నందు జాతీయ స్థాయి కరాటే - కుంగ్ ఫూ చాంపియన్షిప్ పోటీలలో, ప్రకాశం జిల్లా తదాగత్ బోధి ధర్మ షిటోరియో కరాటే ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ సంస్థ విద్యార్థులు పాల్గొని, ఏడు బంగారు పతకాలు, ఐదు వెండి పతకాలు కటాస్ విభాగాలలో పాల్గొని గెలుపొందారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను స్థానిక రైజ్ కళాశాల రాగ (ఉమెన్ ఎంపవర్మెంట్) చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక ప్రత్యేకంగా అభినందించారు. విజేతల వివరాలు డి.విహాస్, యస్‌డి ఆఫ్రిది, ఎస్‌కె అబ్దుల్ రజాక్, జి.హేమంత్ మోక్షిత్ సాయి, ఆశ్రిత్ సాయిరాం బంగారు పతకాలు సాధించారు. ఎస్.శ్రీనిక, వి.మోక్షిత్, అభినాష్ ప్రయాంస్, భాను ప్రతీక్, యువరాజ్, వెండి పతకాలు సాధించారు. ఈ సందర్భంగా శిద్దా ప్రవల్లిక మాట్లాడుతూ నేటి పోటీప్రపంచములో ప్రతి ఒక్కరు శరీరక దృఢత్వాన్ని కలిగివుండాలని అందులో భాగంగానే ఈ కరాటే విద్యలను ప్రోత్సహించాలని అయితే ఈ విద్యలను తమ స్వప్రయోజనాలకు కాకుండా కేవలం ఆత్మ రక్షణ కొరకే ఉపయోగించాలని, ఈ శిక్షణలను రైజ్ కాళాశాలలోని విద్యార్థినులకు గత కొద్దీ సంవత్సరాలుగా శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలియచేశారు. అంతేకాకుండా పతకాలు సాధించే విధంగా తీర్చిదిద్దిన కరాటే మాస్టర్ డి.వెంకటేష్‌ను రైజ్ కాలేజీ యాజమాన్యం తరుపున ప్రత్యేకంగా అభినందించారు.

## రేపల్లె మాజీ సైనికుల యూనియన్ ఆవిర్భావ దినోత్సవంలో తాండ్ర



బాపట్ల మేజర్ న్యూస్ బాపట్ల జిల్లా రేపల్లె లోని మత్స్యకార భవనం లో రేపల్లె మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు సుభానీ భేగ్ అధ్యక్షతన జరిగిన రేపల్లె మాజీ సైనిక సంక్షేమ సంఘం 18 వ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొని రేపల్లె అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియ జేసిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ ముందుగా మాజీ సైనికుల సమస్యలను పరిష్కరించటానికి ఆర్.ఎస్.పి, జెడ్ ఎస్బి అధికారులు తమ శాయశక్తులా కృషి చేస్తూ సంక్షేమాన్ని అందించటం సంతోష దాయకం అని కొనియాడారు. రాష్ట్రంలోని ప్రతి మాజీ సైనికుడు వారికి దగ్గరలోని ఎదో ఒక అసోసియేషన్ లో చేరి మాజీ సైనికుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ బ్రిగేడియర్ వి వెంకట రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణ షీలా మాజీ సైనికుల సంక్షేమానికి సంబందించిన ఎన్నో విషయాలను తెలియ జేసీ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఐడెంటిటీ కార్డు లను అదేవిధంగా డిపెండెంట్ కార్డులను అందించటం కూడా సంతోష దాయకం అని తెలియజేసి, సైనిక్ వెల్ఫేర్ అధికారులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యులు, బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యులు, మాజీ సైనికుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) ఎమ్మెల్యే అభ్యర్థి గా దోవా



రేపల్లె, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జైభీమ్ రావ్ భారత్ పార్టీ(జేబీపీ) తరుపున రేపల్లె ఎమ్మెల్యే అభ్యర్థిగా న్యాయవాది దళిత ఉద్యమ నాయకులు దోవా రమేష్ రాంజీ పేరును పార్టీ అధినేత, మాజీ న్యాయమూర్తి, హైకోర్టు ప్రముఖ న్యాయవాది జడ శ్రావణ్ కుమార్‌లిసోమవారం విజయవాడ కేంద్ర కార్యాలయంలో ప్రకటించారు. ఈ సందర్భంగా రమేష్ రాంజీ రేపల్లె పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట వ్యాప్తంగా తొలివిడతగా 57 అసెంబ్లీ, ఏడు లోకసభ స్థానాల జాబితా విడుదల చేయగా అందులో రేపల్లె అసెంబ్లీ స్థానానికి తన పేరును ఖరారు చేశారన్నారు. దళిత బహుజన ఉద్యమాలలో రేపల్లె ప్రాంతంలో గత 20 సంవత్సరాల నుండి ప్రాతినిధ్యం వహిస్తూ గత పది సంవత్సరాలుగా న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నానన్నారు. ఈ రాష్ట్రంలో గత 5 సంవత్సరములుగా ప్రజా సమస్యల పై బాధితుల తరుపున నిలబడటంతో పాటు వారికి నేను ఉన్నాను అంటూ తన న్యాయమూర్తి ఉద్యోగాన్ని సైతం వదిలేసి ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న జడ శ్రావణ్ కుమార్ ఆలోచనలు నచ్చి 2021లో జై భీమ్ యాక్సెస్ జస్టిస్ లో జాయిన్ అయ్యానని తర్వాత నుండి శ్రావణ్ కుమార్ ఏర్పాటు చేసినటువంటి జై భీమ్ రావ్ భారత్ పార్టీలో చేరి రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జిగాను బాపట్ల జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నట్లు తెలిపారు. తనపై నమ్మకంతో 2024 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీచేసే అవకాశాన్ని కల్పించారని పేర్కొన్నారు. వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా నిత్యం ప్రజలతో ఉంటూ జై భీమ్ రావ్ భారత్ పార్టీ తరుపున గెలిచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి మెజారిటీ ఓట్లు సాధిస్తామని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు, నాయకులు, కార్యకర్తలు ఆయన్ని అభినందించారు..

## వాసవి క్వీన్స్ క్లబ్ అధ్యక్షులుగా అనిత



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో వాసవి క్వీన్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నికలు జిల్లా ప్రతినిధులు కొళ్ళపూడి కల్యాణి ,కొణిజేటి సుధీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షులుగా నాళం అనిత ,సెక్రటరీగా ఆలపాటి అనూష ,ట్రెజరర్ గా ఎండురీ వసుంధరను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. వీరికి ఆర్యవైశ్య సంఘం ,కిరాణా మార్చంట్స్ ,వాసవి క్లబ్ సభ్యులు నూతన కార్యవర్గంకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేబ్రోలు విజయలక్ష్మి, మువ్వల రాజేశ్వరి ,కోడూరి విజయలక్ష్మి, నాళం లావణ్య, కూనం పరమేశ్వరి ,మహేశ్వరి ,సువర్చలదేవి ,తునుగుంట్ల వెంకట సుబ్బారావు ,కోడూరి రామకృష్ణారావు, పి వి రంగారావు ,గుప్తా ,వాసు ,కోడూరి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాలకు తాళాలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రజలకుసేవలందించాలనే ఆశయంతో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలు అశించినంత ఫలితాలు ఇవ్వడం లేదు వెలిగండ్ల మండలంలో 7 వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలు ఉన్నావి ఇక్కడ 12 రకాల వైద్య సేవలతో పాటు 14 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిచాల్సి ఉంది. ఇవ్వన్నీ అందించాల్సిన ఎంఎల్ఎ హెచ్పిలు గాలికి వదిలేశారు. మడలంలోని పి.నాగులవరం, కంకణం పాడు, ఇమ్మడిచెరువు, రాళ్ళపల్లి వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలాల్లో మం గళవారం కనీసం తలుపులు తీయక పోవడంతో కేంద్రాలకు వచ్చిన రోగులు తలుపులు తీయకపోవడం చూసి వెనక్కి వెళుతున్నారు. క్యాంపులు ఉన్నప్పుడు మాత్రమే ఎమ్మెల్ హెచ్‌పిలు వస్తారని మిగతా రోజుల్లో ఎప్పుడు రారని తెలిపారు. ఒక వేల వచ్చిన మందుల కోసం కేంద్రానికి వెల్తే రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. కొన్ని కేంద్రాల్లో కూడా మందులు కూడా లేవు ఈ వ్యవస్థలో పనిచే యని, సమయపాలన పాటించని వారిపై ఉన్నత అధి కారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## జగన్ మోసాలను గుర్తించండి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాజధాని అమరావతి వ్యతిరేకంగా జగన్ చేసిన మోసాన్ని ప్రజలు గుర్తు చేసుకోవాలని జడ్పిటిసి సభ్యులు, టిడిపి నాయకుడు నారా సుబ్బయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఓగిబోయిన వెంకట యాదవ్, టిడిపి సీనియర్ నాయకుడు బొమిడి రామకృష్ణుడు అన్నారు. మండలంలోని ఆముదాలపల్లి పంచాయితీ లో మొదటి రోజు మంగళవారం బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. బెల్లంకొండ వారి పాలెం, చింత రేవు, అమ్ముందాలపల్లి గ్రామాలలో పర్యటించి టిడిపి, జనసేన కలయికతో ప్రవే శపెట్టిన సూపర్ సిక్సుపథకాలను ప్రజలకు వివరించి భరోసా కల్పించారు. రాబోయే ఎన్నికలలో టిడిపి జనసేన కలయికతో ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు రేపల్లె ఎమ్మెల్యేగా అనగాని సత్యప్రసాద్ అత్యంత మెజార్టీతో గెలిపిం చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పంతానిమురళీధర్ రావు, మరకాముసలయ్య, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు నరేష్ యాదవ్, నాయు డు గోపి, కొలసాని రాము, కూచిపూడి మోహన్ రావు, సొంటి శ్రీనివాసరావు, ఎల్లయ్య, ఇమ్రాన్ ఖాన్, ఖాదర్ బాబు, జిలాని, టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మెగాజాబ్ మేళాకు విశేష స్పందన

**157 మంది అభ్యర్థులు ఎంపిక**

**92 మందికి ఆఫర్ లెటర్స్ అందజేత**



అద్దంకి, మేజర్ న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి శాఖ మరియు సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన మెగా జాబ్ మేళా కు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాలో 22 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. 950 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా 187 మంది అభ్యర్థులను సెలెక్ట్ చేసి అందులో 92 మందికి ఆఫర్ లెటర్స్ అందించడం జరిగిందనీ జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి తమ్మాజీరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైకాపా నాయకులు పానెం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఇది సువర్ణ అవకాశమని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నాడు నేడు ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేయటం తో పాటు స్కిల్ డెవలప్మెంట్ నందు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నందు స్కిల్ హబ్ ఏర్పాటు చేయటం, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో స్కిల్ కళాశాల ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పద్మేష్, ఎంపీడీవో సత్యనారాయణ, మెప్మా సి ఎం ఎం ఫణి కుమారి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మాకినేని శ్రీనివాసరావు, యంగ్ ప్రొఫెషనల్ హారిక సౌగంధి, ప్లేస్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్, గోపి మరియు స్కిల్ డెవలప్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాస్టర్స్ యూనియన్ కార్యవర్గ కమిటీ సమావేశం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎన్జీవో కాలని నందు గల క్రీస్తు సంఘం చర్చ్ బిల్డింగ్ నందు యర్రగొండపాలెం నియోజకవర్గ పాస్టర్స్ యూనియన్ కమిటీ అధ్యక్షులు బ్రదర్ సన్నెపోగు సుందర్రాజు ఆధ్వర్యంలో మంగళవారం నెలవారి సహ వాస కూడిక జరిగినది. ఈ మీటింగులో ఐదు మండలాల అధ్యక్షులు, కార్యవర్గ కమిటీ సభ్యులు ఐదు మండలాలలో మండల హెడ్ క్వాటర్స్ నందు కమిటీ హాల్స్, బరియల్ గ్రౌండ్స్ గురించి మాట్లాడటం, చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల అధ్యక్షులు, త్రిపురాంతకం మండల అధ్యక్షులు రెవ.పల్లెపోగు డగ్లస్ మరియు నియోజకవర్గ పాస్టర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు రెవ.రావూరి ఆనందరావు, జనరల్ సెక్రటరి బ్రదర్ చాట్ల గంగయ్య, జాయింట్ సెక్రటరి రెవ. కొండెపోగు సామ్యేల్, సలహాదారులు రెవ. వీరదాసు ఆశీర్వాదము, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్ మాకం జాన్, పాస్టర్ చాట్ల కోటయ్య, నియోజకవర్గ యూనియన్ కమిటీ సభ్యులు, పాస్టర్స్ పాల్గొన్నారు.

## కొత్త పనులపై గ్రామసభలు ఏర్పాటు చేస్తాం



జరుగుమల్లి మేజర్ న్యూస్: 2024 జరగబోయే మహాత్మ జాతీయ ఉపాధి హామీ పనుల్లో కొత్త పనులపై గ్రామసభలు ఏర్పాటు చేస్తారని మెప్మా పిడి సీనా రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పి.డి శీనా రెడ్డి ఇక్కడ చేపట్టిన ప్రజా వేదికలో ఎటువంటి పొరపాటు జరగలేదని కొన్నిచోట్ల వేసిన మొక్కలు మాత్రమే బతికించలేకపోయారని ఆయన సందర్భంగా తెలిపారు చేసే పని ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అయితే ఉపాధి కూలీలకు చేసే పనిని కొలతల ప్రకారమే పనిచేస్తేనే వారి కూలి గిట్టుబాటు అవుతున్న విషయాన్ని తెలియపరచాలన్నారు. అయితే ఇంకనుంచి అటువంటి పొరపాటు చేయకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే.జలజాస్మి, విజిలెన్స్ అధికారి ఝాన్సీ రాణి పాల్గొన్నారు.

## పదలకు ఆర్థిక వరం 'ఇందిరమ్మ అభయ హస్తం' : ఈదా




ఒంగోలు,మేజర్‌న్యూస్: 26న అనంతపురం జిల్లాలో జరిగిన కాంగ్రెస్ పార్టీ 'న్యాయ సాధన బహిరంగ సభ'లో ప్రకాశం జిల్లా నుంచి పాల్గొన్న ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకుడికి, కార్యకర్తలకు, అభిమాను లందరికీ ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదా సుధాకరరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈదా మాట్లాడుతూ నిన్న జరిగినటువంటి బహి రంగ సభలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి సారథ్యంలో ఎన్నికల శంఖారావాన్ని పూరించడం జరిగింది. అనంతపురం జిల్లా నుంచి ఈ సభలో మొదటిగా ఇందిరమ్మ అభయ హస్తం కింద మొదటి గ్యారంటీ పథకాన్ని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రకటించడం జరిగింది. ప్రతి పేద కుటుంబానికి ప్రతినెలా 5000 రూపాయలు ఆ కుటుంబంలోని మహిళలకి అందే విధంగా ఈపథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా ఇటువంటి పథకం అమలులో లేదని మొదటిగా ఆంధ్ర రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే ఈ పథకాన్ని అమలు చేస్తామని, సంవత్సరానికి రూ 60 వేల రూపాయలు ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఈ పథకం ద్వారా అందిస్తుంది అని తెలిపారు. ఏఐసిసి అధ్యక్షులు మల్లి కార్జున ఖర్గే దేశ రక్షణ కోసం జవాన్ల భర్తీని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని, యువతని నిర్వీర్యం చేసే పనిలో భాగంగా అగ్నిపథ్ పథకాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించాడు అని ..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అగ్నిపథ్‌ని రద్దుచేసి పాత పద్ధతిలోనే దేశ రక్షణకు జవాన్ల భర్తీ చేస్తుందని తెలియజేశారు. ఇది దేశంలో ఉన్నటువంటి యువతకి ఈ పాత రిక్రూట్మెంట్ ద్వారా న్యాయం జరుగుతుందని అగ్నిపథ్ ద్వారా కేవలం నాలుగు సంవత్సరాలు యువత ఆ ఉద్యోగంలో ఉంటాడని ఆ తర్వాత అతని జీవితానికి భరోసా ఉండదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ వుద్దండి మల్లికార్జునరావు, జిల్లా ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీ దేవి రెడ్డి ఆదినారాయణ రెడ్డి, జిల్లా మీడియా కోఆర్డినేటర్ ప్రసన్నరాజు,పీసీసీ సభ్యులు ఎస్కే రసూల్,పఠాన్ కరిముల్లాఖాన్, నాగేంద్రప్రసాద్, జిల్లారాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు రంగనాయకులు, పాల్గొన్నారు.

## రిజర్వ్ బ్యాంక్ సహకారంతో వ్యాస రచన పోటీలు

నాగులప్పలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అమ్మనబ్రోలు గ్రామంలో సి.ఎస్.ఆర్. జడ్పీ హైస్కూల్లో రిజర్వ్ బ్యాంక్ ఇండియా వారి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు సందర్భంగా లీడ్‌బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లీడ్ బ్యాంక్ మేనేజర్ యూ.అబ్దుల్ రహీం, ఆఫీసర్, బి.అనిల్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సత్యవతి పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి మేక వైష్ణవి, రెండవ బహుమతి టీ. బ్రహ్మేంద్ర చౌదరి, తృతీయ బహుమతి శ్రీ చక్రవర్తిలు అందుకున్నారు. ప్రోత్సాహక బహుమతులుగా ఇ.హేమ సాయి, ఇ. రాహుల్ లకు నగదు బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఫైనాన్షియల్ లిటరసీ కౌన్సిలర్ సిహెచ్ సాయికుమార్ పాల్గొన్నారు.

# పరిశ్రమల ఏర్పాటుతోనే వలసల నివారణ

**- వెనుకబడ్డ కందుకూరు అభివృద్ధిపై పక్కాప్రణాళిక : ఇంటూరి నాగేశ్వరరావు**



కందుకూరు, మేజర్‌న్యూస్: వెనుకబడ్డ కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి తన వద్ద పక్కా ప్రణాళిక ఉందని, రాబోయే తెలుగుదేశం - జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే దాన్ని అమలు చేస్తామని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు పట్టణంలోని రెండవ వార్డ్ జనార్ధన కాలనీలో మంగళవారం సాయంత్రం బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నాగేశ్వరరావు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కరపత్రాలు పంచుతూ, ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గం నుంచి ప్రతి ఏటా వేల కుటుంబాలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నాయని, స్థానికంగా సరైన ఉపాధి అవకాశాలు లేక ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ఎక్కువగా బేల్దారి పనుల కోసం హైదరాబాద్, బెంగళూరు ప్రాంతాలకు కుటుంబాలతో సహా వలసలు వెళుతున్నారని తెలిపారు. ఈ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో గత ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు ఏషియన్ పేపర్ పరిశ్రమ, పోర్టు వద్ద అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు ఆలోచన చేశారని చెప్పారు. కానీ వైసీపీ ప్రభుత్వం రాగానే పరిశ్రమను ఏర్పాటు చేయనీకుండా వెళ్ళగొట్టారని, పరిశ్రమ ఏర్పాటైఉంటే ఈపాటికి 20 వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి దొరికి ఉండేదని వ్యాఖ్యానించారు. ఈ ప్రభుత్వానికి పడగొట్టడం, కంపెనీలను వెళ్ళగొట్టడం తప్ప ఇంకేమీ చేతకాదని నాగేశ్వరావు విమర్శించారు. రాబోయే కొత్త ప్రభుత్వంలో కందుకూరు ప్రాంతంలో భారీ ఎత్తున పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారం చుట్టుబోతున్నట్లు నాగేశ్వరరావు వివరించారు. ఈ మంచి పనులన్నీ జరగాలంటే ప్రజలంతా తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే కందుకూరు నుంచి ఎమ్మెల్యేగా గెలిచేందుకు తనకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని, అందరి రుణం తీర్చుకుంటూ అభివృద్ధికై నిరంతరం పాటు పడతానని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.

# ఘనంగా శ్రీసాయి బాలాజీ పాఠశాల కలర్స్ డే వేడుకలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ సాయిబాలాజీ పాఠశాలలో ఘనంగా కలర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మూవ్మెంట్ ఫర్ పీస్, జస్టిస్ రాష్ట్ర అద్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలర్స్ డే కార్యక్రమం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు బాల్యదశ నుండి నైపుణ్యం, సమాజం పట్ల అవగాహన కల్పించేలా మలచడమే కాకుండా, వారిలో ఉన్న హెచ్చుతగ్గులను గుర్తించి మంచి నైపుణ్యం గల సృజనాత్మకతను కృషి చేస్తున్న పాఠశాల తీరు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అలాగే ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యార్థులను ముందుచూపుతో వారిలో నైపుణ్యాన్ని గుర్తించి తీర్చిదిద్దడం హర్షనీయం అని అన్నారు. పాఠశాల డైరెక్టర్, కరస్పాండెంట్ పి ప్రకాశరావు మాట్లాడుతూ సాయి బాలాజీ పాఠశాలలో విద్యార్థులను భావిభారత పౌరులను తీర్చిదిద్దేందుకు ఎక్కడ రాజీ పడకుండా వారిలోని నైపుణ్యాలను గుర్తించి తీర్చిదిద్దుతున్నామని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ సయ్యద్ మస్తాన్ వలి మాట్లాడుతూ పాఠశాలలో నేడు కలర్స్ డే నిర్వహించామని గ్రీన్, ఆరెంజ్, రెడ్ కలర్స్ లలో రకరకాల పరికరాలు, ఫ్రూట్స్ తదితర వస్తువులను విద్యార్థులతో తయారు చేయించామని బాల్యదశలో నుంచే వారిలో నైపుణ్యాన్ని గుర్తించి, భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. తదనంతరం ముఖ్య అతిథి యంపిజే రాష్ట్ర అద్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్‌ను సన్మానించారు.

# ఎస్సీ ఎస్టీ కేసులో ఎస్సై, పోలీసుకు మూడేళ్ల జైలు శిక్ష

**ప్రజల్ని కొట్టే పోలీసులకు ఈ తీర్పు కనువిప్పు కావాలి:దళిత నేత నీలం నాగేంద్రం**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎస్సీలను పోలీస్ స్టేషన్లో నిర్బంధించి, చిత్రహింసలు పెట్టిన ఎస్ఐ బలగాని జగన్మోహన్ రావు, కానిస్టేబుల్ కాసా కిరణ్ కుమార్లకు ఎస్సీ, ఎస్టీ కోర్టు 3 సంవత్సరాల జైలు, 23 వేల రూపాయల జరిమానా విధించడాన్ని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు స్వాగతించారు. మంగళవారం ఒంగోలులోని తన కార్యాలయంలో నాగేంద్ర విలేకరులతో మాట్లాడారు. పోలీసులకు ప్రజల్ని కొట్టే హక్కు లేదన్నారు. పోలీసులు ఎస్సీ, ఎస్టీ వర్గాలపై తరచూ చేయి చేసుకుంటున్నారని నాగేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2016 జనవరి 5 న జె.పంగులూరు మండలం కోటపాడు గ్రామానికి చెందిన నేలపాటి ఇమ్మానుయేల్, మంద వెంకటేశ్వర్లులు డబ్బుల దగ్గర గొడవ పడి పరస్పరం కేసులు పెట్టుకున్నారన్నారు. పెద్దల సలహా మేరకు కేసు వెనక్కి తీసుకోవాలని జనవరి 9న పోలీస్ స్టేషన్కు వెళ్లిన నేలపాటి ఇమ్మానుయేలును ఎస్సై బలగాని జగన్మోహన్రావు, కానిస్టేబుల్ కాశా కిరణ్ కుమార్‌లు తీవ్రంగా కొట్టారన్నారు. ఇమ్మానియేల్‌పై దాడి జరగటాన్ని ప్రశ్నించిన గోళ్లమూడి తిరుపాలును, పోలీసుల్ని ప్రశ్నిస్తావా అని ఎస్సై బలగాని జగన్మోహన్రావు, కానిస్టేబుల్ కాశా కిరణ్ కుమార్‌లు స్టేషన్లో కొక్కానికి కట్టేసి గాల్లో వేలాడదీసి దారుణంగా కొట్టారన్నారు. తిరుపాలు ఎస్సీ కావడంతో పోలీసులు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారన్నారు. రాజీపడకుండా తిరుపాలు న్యాయం కోసం నిలబడినందు వల్లే, ఎస్సై బలగాని జగన్మోహన్రావు, కానిస్టేబుల్ కాశా కిరణ్ కుమార్‌లకు ఎస్సీ ఎస్టీ కోర్టు జడ్జి శిక్ష విధించారన్నారు. ధైర్యంగా తనకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేసి, పోలీసులకు శిక్ష పడేలా చేసిన గోళ్లమూడి తిరుపాలును దళితులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రజల్ని కొట్టే పోలీసులకు ఈ తీర్పు కనువిప్పు కావాలన్నారు. సమావేశంలో మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించిన ఇంటూరి నాగేశ్వరరావు




కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని 2వ వార్డులో ఒంగోలు చైతన్య కార్డియాక్ సెంటర్,స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపును నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఇంటూరి స్వయంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. క్యాంప్ నిర్వాహకులు వై ఎల్ నారాయణ, సహజానందం, సిబ్బందిని నాగేశ్వరరావు అభినందించారు. ఇలాంటి క్యాంపులు నిర్వహించడం పేద ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. కాలనీవాసులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి టిడిపి మేనిఫెస్టో

**తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు మంగళవారం 35వ డివిజన్ 93, బూత్‌లో తెలుగుదేశం, జనసేన, ఉమ్మడి అభ్యర్థి దామచర్ల జనార్ధన్ రావు గెలుపు కోసం ఇంటింటికి తెలుగుదేశం, బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలని ఓటర్లకు తెలియజేస్తూ, లిదామచర్ల జనార్ధన్ రావుని ఆశీర్వదిస్తూ మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తు మీద వేసి అఖండ మెజార్టీ చేకూర్చవలసిందిగా 93 బూత్ ఓటర్ మహాశయులు నుకోరుతూ మంగళవారం ప్రచారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానిలో 35 డివిజన్ అధ్యక్షులు ఎస్ఎటి రాజేష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి లికామరాజు గడ్డ కుసుమ కుమారి, క్లస్టర్ ఇంచార్జీ గార్లపాటి శ్రీనివాస్ రావు, 153 బూత్ ఇంచార్జ్ మల్లిపెద్ది నాగేశ్వరరావు 93 బూత్ ఇంచార్జ్ గుండె బొమ్మ వెంకట్రావు, 94 బూత్ ఇంచార్జ్ పోతినేని వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు, అబ్బూరి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు కాకర్ల అంజయ్య, తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్స్ నగర కార్యదర్శి నాగేశ్వరరావు నాయక్, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు మన్నేపల్లి హరికృష్ణ, రాయపాటి వెంకటేశ్వర్లు మారెళ్ల వాసు బాబు, సిరిగిరి వెంకట రావు, జనసేన నాయకులు, సాయి టీమ్, బోలా కుమార్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపిని వీడిన తోట మహేష్

**దామచర్ల సమక్షంలో టిడిపి తీర్థం**



ఒంగోలు, మేజర్‌న్యూస్: 12వ డివిజన్‌లోని వైసీపి నేత తోట మహేష్ పార్టీని వీడారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ సమక్షంలో టీడిపి తీర్థం పుచ్చుకున్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబూరి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**- ఆర్డీఓకు మున్సిపల్ చైర్మన్ వినతి**



కనిగిరి, మేజర్‌న్యూస్: అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల ఇవ్వాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ కోరారు. మంగళవారం కనిగిరి రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో రెవెన్యూ డివిజన్ అధికారి పాలపర్తి జాన్ ఇర్విన్‌కు జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల ఇవ్వాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను పారదర్శకంగా అందించేందుకు కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. ఇళ్ల స్థలాల విషయంలో ఎదురైన ఇబ్బందులన్నిటినీ పరిగణనలోకి తీసుకొని జర్నలిస్టులకు మేలు జరిగేలా చర్యలు చేపట్టమని ఆర్డీఓను కోరగా ఆయన సానుకూలంగా స్పందించి త్వరిత గతిన ఉన్నతస్థాయి అధికారులతో మాట్లాడి ప్రభుత్వం జీవో ప్రకారం ఇళ్ళ స్థలాలు కేటాయించడం జరుగుతుందని ఆయన అన్నారు.

## బాబు వస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు



పామూరు, మేజర్‌న్యూస్: ఒక్క అవకాశం పేరుతో అధికారం చేపట్టి వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని తిరిగి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని టిడిపి నేతలు అన్నారు. తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపుమేరకు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని 264 పరిధిలో బాబు షూరిటి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి బాట్ నమోదు చేసి వైసీపీ ప్రభుత్వం అరాచక విధానాల వివరించి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బొల్లా నరసింహా రావు, సయ్యద్ అమీర్ బాబు,యిర్రి కోటిరెడ్డి, నొస్సం నాగేంద్ర చారి, ఉప్పలపాటి హరిబాబు, యిర్రి శ్రీనివాసుల రెడ్డి, మండ్ల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## హెూమంలో మాగుంటతో పాటు ఎంపీపీ నిర్మల సత్యనారాయణ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మంగళవారం చేపట్టిన హెూమం కార్యక్రమంకు జరుగుమల్లి మండల ఎంపీపీ బెల్లం నిర్మల సత్య నారాయణ దంపతులు హెూమంలో పాల్గొన్నారు.

## ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: గత ఏడాది చేపట్టిన మహాత్మజాతీయ ఉపాధి హామీ పనుల చేపట్టిన పనులను పై సామాజిక తనిఖీ ఆధ్వర్యంలో ప్రజా వేదిక కార్యక్రమం ఎంపీడీవో కే.జలాజాస్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా జిల్లా పిడిసినారెడ్డి పాల్గొన్నారు తొలుత ఎస్ఆర్పీలు ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక తనిఖీ నివేదికను తొలుత చదివి వినిపించారు చేపట్టిన మహాత్మ జాతీయ ఉపాధి హామీ పనులలో సామాజిక తనిఖీ బృందం చేపట్టిన తనిఖీల్లో గ్రామాల వారిగా చదివి వినిపించారు. అయితే ఈ పనులలో కొన్నిచోట్ల మాస్టర్ లోలో వేయకుండానే పేమెంట్ చెల్లించినట్లు సామాజిక బృందం బట్టబయలు చేశారు. అయితే కొన్నిచోట్ల జామాయిల్ వేసిన మొక్కలు ఎక్కడ కనిపించకపోవడం వేసిన మొక్కలు బతికించకపోవడం దాంతో వేసిన మొక్కలు కనిపించలేదని ఈ ప్రజా వేదికలో సామాజిక తనిఖీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ, ఏపీ డి.సుబ్బారావు, ఏపిఓ నాగరాజు పాల్గొన్నారు.

## దామచర్లపై తప్పుడు రాతలు మానుకోండి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దామచర్లపై తప్పుడు రాతలు మానుకోవాలని, లేదంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఉంటాయని అధికార పార్టీ పత్రికకు తెలుగు యువత నాయకులు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు హెచ్చరించారు. ఒంగోలు నగరంలోని టీడీపీ కార్యాలయం నందు మీడియా సమావేశంలో నేతలు మాట్లాడారు. అధికార పార్టీ పత్రికలో దామచర్ల జనార్ధన్ మీద తప్పుడు రాతలు రాయడానికి తీవ్రంగా ఖండిస్తునాం తెలియజేశారు. వైసీపీ కరపత్రం లాగా వ్యవహిస్తుందన్నారు. నారా చంద్రబాబు నాయుడు, పవన కళ్యాణ్ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి వ్యక్తి దామచర్ల అన్నారు. మీడియా సమావేశం అనంతరం పేపర్‌ను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముత్తాన శ్రీనివాసరావు, చెంగల శెట్టి అశోక్, బోడేపూడి శివప్రసాద్, నల్లమోతు రమేష్, తిప్పరపల్లి రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

## రియాజ్‌పై తప్పుడు రాతలు మానుకోండి

**అధికార పార్టీ పత్రికపై భగ్గుమన్న జనసైనికులు**



ఒంగోలు, మేజర్‌న్యూస్:ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ మీద అధికార పార్టీ పత్రిక తప్పుడు రాతలుపై జనసేన శ్రేణులు భగ్గుమన్నారు. ఒంగోలులోని జనసేన పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి పత్రికను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ జడ బాల నాగేంద్ర మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడే కొద్ది వైసీపి పేపర్ పత్రికా విలువను తుంగలో తొక్కుతూ అసత్య రాతలు రాస్తుందని ధ్వజమెత్తారు. జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌పై అసత్య వార్తలు, కథనాలు మానుకోవాలని హితవు పలికారు. లేదంటే పత్రికా కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో జనసేన టిడిపి పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా దామచర్ల జనార్దన్ విజయానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి చనపతి రాంబాబు, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, నగర కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబుని కలిసిన జంకె



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఏపిఐఐసి కార్యాలయంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబుని ఏపీఐఐసి చైర్మన్, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు, మార్కాపురం మాజీ శాసన సభ్యులు జంకె వెంకట రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు.

## మండల టిడిపి ఉపాధ్యక్షుడిగా రామకృష్ణ



మార్టూరు, మేజర్‌న్యూస్: మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా మార్టూరు పట్టణానికి చెందిన దురశాల రామకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు. తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న రామకృష్ణకు మండల పార్టీలో అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం రామకృష్ణ చేస్తున్న కృషికి ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఏలూరి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలుగు ప్రొఫెషనల్ వింగ్ పార్టీకి వెన్నుదన్నుగా నిలవాలి

### - టిపిడబ్ల్యు నియోజకవర్గ కమిటీ నియామకం



పర్చూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీకి తెలుగు ప్రొఫెషనల్ వింగ్ వెన్నుదన్నుగా నిలవాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు.ఈ మేరకు పర్చూరు నియోజకవర్గ తెలుగు ప్రొఫెషనల్ వింగ్ నూతన కమిటీని ఆయన ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా తేసుకెళ్ళాలన్నారు. సాంకేతికపరంగా పార్టీకి అండగా ఉండాలన్నారు. నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే ఏలూరి శుభాకాంక్షలు తెలిపారు.

**పర్చూరు నియోజకవర్గ కమిటీ...**

పర్చూరు నియోజకవర్గ అధ్యక్షుడిగా వెంపరాల జితేంద్ర పవన్ (చింతపల్లిపాడు), నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులుగా యాగంటి రాఘవ (దర్శి), వంకాయలపాటి వెంకటసుబ్బయ్య (స్వర్ణ), చింతనిప్పుల సుమంత్ (బొబ్బేపల్లి), బాచిన తిరుపతయ్య (నక్కలపాలెం), ఈరపునేని రాము (పూనూరు), కొల్ల వెంకట నాగ అషిత్ (నాగులపాలెం), పాద శ్రీరామచంద్రమూర్తి (గొనసపూడి), అదిపూడి రవికుమా ర(యర్రంవారిపాలెం) తదితరులును ఎన్నుకున్నారు.

## క్రీడాకారులకు క్రీడా సంఘాలకు రాజకీయ పీడ పట్టించిన జగన్ రెడ్డి

### - ఎమ్మెల్యే గొట్టిపాటి



అద్దంకి, మేజర్ న్యూస్: క్రీడాకారులకు క్రీడా సంఘాలకు కూడా రాజకీయ పీడ పట్టించిన వ్యక్తి జగన్ రెడ్డి అని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. భారతదేశం తరుపున పలు టెస్ట్ మ్యాచ్ లు ఆడిన అంతర్జాతీయ క్రికెటర్ తిరుపతిలోని వైకాపా పార్టీకి చెందిన ఓ సాధారణ కార్పొరేటర్ దెబ్బకు క్రికెటర్ హనుమ విహారి ఆంధ్ర రంజి జట్టు కెప్టెన్సీ కోల్పోవడంతో పాటు తీవ్ర అవమాన భారంతో ఏకంగా జట్టునే వదిలి వెళ్ళిపోయేలా తీవ్ర మనోవేదనకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై సహచర ఆటగాళ్లు అందరూ స్పందిస్తూ విహారి తప్పేమీ లేదని డ్రెస్సింగ్ రూమ్ లో జరిగిన చిన్న విషయంపై కెప్టెన్సీ బాధ్యతల నుంచి వైదొలిగేలా చేయటం బాధాకరమని తెలపడం జరిగిందని అన్నారు. చిన్న చిన్న ఘటనలు జరిగినప్పుడు తామందరం అక్కడే ఉన్నామని సపోర్ట్ స్టాఫ్ కూడా అక్కడే ఉందని చెప్పారు. ఆ మాటలు కేవలం చాలా సాధారణంగా జరిగేవేనని క్రికెట్ టీం సభ్యులందరూ ఇదే విషయంపై ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కు ఒక మెమొరండం సమర్పించారంటే విహారి పనితీరు పట్ల ఆటగాళ్లు సదాభిప్రాయం కలిగి ఉన్నారనేది తెలుస్తుందన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాజకీయ ఒత్తిడికి గురై రాష్ట్రానికి ప్రతిష్ట తెచ్చే విహారి పట్ల అనుసరించిన విధానం సరైనది కాదని క్రికెట్ అభిమానులు అందరూ వ్యాఖ్యానిస్తున్నారని అన్నారు. జగన్ రెడ్డి పాలనలో క్రీడా వ్యవస్థను నీరుగారుస్తున్నారని క్రీడాభివృద్ధికి 57 నెలల పాలనలో చేసింది ఏమీ లేదని దీనిపై యువతలో వ్యతిరేకత ఎక్కువైందన్నారు. రానున్న ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ఆడదాం ఆంధ్ర పేరుతో జగన్ రెడ్డి ప్రచార ఆర్భాటం చేశారని క్రీడా వస్తువులు కూడా నాసిరకమైనవని అందులోనూ యధావిధిగా అవినీతే జరిగిందని అన్నారు. జగన్ ప్రభుత్వం క్రీడాకారుల భవిష్యత్తుతో ఆడుకుంటుందని ఆంధ్ర ప్రదేశ్ ప్రతిష్ట దిగజారిస్తున్నారని, మేటి క్రీడాకారులను పరుగు రాష్ట్రాలకు తరమేస్తుందని పెట్టుబడులు కూడా పొరుగు రాష్ట్రాలకు తరిమేసి నిరుద్యోగం పెంచారని అన్నారు. అలాగే మేటి క్రీడాకారుడు అయిన విహారిని పొరుగు రాష్ట్రానికి వెళ్లే విధంగా అనుచిత చర్యలను చేపట్టటం సరికాదని హితవు పలికారు. హనుమ విహారిని ఇష్టరీతిన మాట్లాడిన వైకాపా నేతలు తక్షణమే క్షమాపణలు చెప్పి అతనికి తిరిగి కెప్టెన్సీ ఇచ్చి రాష్ట్ర క్రీడాభివృద్ధికి తోడ్పడేలా మరెందరికో శిక్షణ అందించాలని రాష్ట్ర ప్రతిష్టత ను ప్రపంచం మొత్తం తెలిసేలా తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ప్రకటన ద్వారా తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి కరాటేలో మెరిసిన స్ప్రింగ్‌బోర్డు విద్యార్థులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గత ఆదివారం కదిరిలో నిర్వహించిన 4వ నేషనల్ లెవెల్ కరాటే ఛాంపియన్ షిప్ -2024 కరాటే పోటీలో గిద్దలూరులోని స్ప్రింగ్‌బోర్డు పాఠశాలకు చెందిన విద్యార్థులు కటా, కుమితే విభాగాలలో ప్రతిభ కనబరిచారని డైరెక్టర్ మణి చైతన్య అన్నారు. ఈ



కరాటే టోర్నమెంట్లో కటా విభాగంలో మాన్విత్ కార్తీ, హన్సిని బంగారు పతకాలు, కుమితే విభాగంలో రాహుల్ తేజ్‌కు బంగారు పతాకం, మాన్విత్ కార్తీ, హన్సిని, గురుచరణ్, అలెక్స్, హారి, అర్జున్ రామ్, ఉమేష్‌లు కాంస్య పతకాలు, గణేష్, భాను ప్రకాష్, అబ్దుల్ మసద్ రజత పతకాలు సాధించారని ప్రిన్సిపాల్ శ్వేత తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల కరెస్పాండెంట్ డా.జె.వి.నారాయణ మాట్లాడుతూ చిన్నతనం నుంచి విద్యార్థుల ఆసక్తిని గమనించి ప్రోత్సహించిన తల్లిదండ్రులను, పిల్లలను కరాటేలో తీర్చిదిద్దిన కరాటే మాస్టర్ షాషావలిని అభినందించారు. స్ప్రింగ్‌బోర్డు స్కూల్‌లో చదువుతో పాటు కంప్యూటర్స్, అబాకస్, స్పోకెన్ ఇంగ్లీష్, స్పోర్ట్స్, డాన్స్, కరాటే లాంటి వివిధ రంగాలలో విద్యార్థులను ప్రోత్సహిస్తామని డా.జె.వి.నారాయణ అన్నారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను, కరాటే మాస్టర్ షాషావలిని సన్మానించారు.

# 'సిద్ధం' సభకు పటిష్ట బందోబస్తు

## - సిద్ధం సభ భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ





అద్దంకి, మేజర్ న్యూస్ : కొరిసపాడు మండలం పిచికలగుడిపాడు సమీపంలో మార్చి మూడో తేదీ జరగనున్న సిద్ధం సభకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రానున్న నేపథ్యంలో భద్రత ఏర్పాట్లను బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మంగళవారం పరిశీలించారు. సభా స్థలాన్ని, హెలీప్యాడ్ ఏర్పాటు చేసే స్థలాన్ని, పార్కింగ్ ప్రదేశాలను ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ తులసిల రఘురాం తో కలిసి స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వాహన పార్కింగ్ సమస్యల తలెత్తకుండా జాతీయ రహదారికి ఇరువైపులా తగిన పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేయించాలన్నారు. వాహనాలు పార్కింగ్ ప్రదేశాలలోకి సులువుగా వెళ్లడానికి తగిన ర్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. జాతీయ రహదారిపై వచ్చు వాహనాలను దారి మళ్లించు ప్రదేశాలను గుర్తించి రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మూడవ తేదీ ఆదివారం సుమారు 100 ఎకరాలలో సిద్ధం సభ జరగనుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి 10 లక్షల మందికి పైగా ప్రజలు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామన్నారు. అందుకు అనుగుణంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తూ తగిన భద్రతా చర్యలను తీసుకుంటున్నామన్నారు. ట్రాఫిక్ సమస్యలు తప్పకుండా వాహనాల దారి మళ్లింపునకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. సభా ప్రాంగణాన్ని, హెలిఫ్యాడ్ ఏర్పాటు చేసే స్థలాన్ని, పార్కింగ్ ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ మహేష్, చీరాల డిఎస్పి ఎస్ ప్రసాద్ రావు, రేపల్లె డిఎస్పి టి మురళీకృష్ణ, బాపట్ల డిఎస్పి సిహెచ్ మురళీకృష్ణ, క్రైమ్ డిఎస్పి సిహెచ్ శ్రీనివాసరావు, ఏ ఆర్ డి ఎస్ పి చంద్రమోహన్, ట్రైనీ డిఎస్పి విద్య శ్రీ, ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావు, అద్దంకి టౌన్, రూరల్ సీఐలు కృష్ణయ్య, శివరామ కృష్ణారెడ్డి ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో బిజెపి ప్రజా పోరు యాత్ర



మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రజా పోరు యాత్రలో భాగంగా మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం మార్కాపురం మున్సిపాలిటీ 14వ బ్లాక్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ వన్ ప్రాంతంలో పర్యటించిన బిజెపి నాయకులు ఈ సందర్భంగా కాలనీవాసులు వారి సమస్యలను మా దృష్టికి తీసుకువచ్చి మమ్మల్ని పట్టించుకుండే నాధుడే లేడా మా మొర వినే నాయకులే లేరా మా కాలనీకి మౌలిక వసతులు కల్పిస్తామని 15 సంవత్సరాలు పూర్తి అవుతున్న ఒక్క సరైన ప్రజా ప్రతినిధి మాకు న్యాయం చేయలేదని అన్నారు. ఇందిరమ్మ కాలనీలో కొన్ని వీధులు అడవిని తలపిస్తున్నాయని ఈ సందర్భంగా అసెంబ్లీ ఇన్చార్జ్ పివి కృష్ణారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎస్టీ, ఎస్సీ బీసీలకు మార్కాపురం పట్టణ ప్రాంతానికి 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయించినప్పటికీ మున్సిపాలిటీ వారు సరైన పద్ధతిలో నిధులను వినియోగించుకోలేక గెలిచిన ప్రజాప్రతినిధులు పదవులను ఎంజాయ్ చేస్తున్నారే తప్ప ప్రజా సమస్యలపై దృష్టి పెట్టే పరిస్థితిలో లేరని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యల లక్ష్మి, కో కన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్, రాజా శ్రీకాంత్, పొట్టి సుబ్బారావు, జీవీ రెడ్డి మురళి, ఎస్.వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 16కు మార్చిన జాతీయ లోక్ అదాలత్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్చి 9న జరగవలసిన జాతీయ లోక్ అదాలత్‌ను మార్చి 16వ తేదీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ,అమరావతి వారి ఆదేశాల ప్రకారం మార్చడమైనది.మార్చి 8న మహాశివరాత్రి సందర్భాన్ని పురస్కరించుకొని మార్పు చేశారు. గిద్దలూరు కోర్ట్ పరిధిలో ఉన్న ఆరు మండలాల ప్రజలు, కక్షిదారులు ఈ మార్పును గమనించి, మార్చి 16న జరుగు జాతీయ లోక్‌అదాలత్‌లో ఎక్కువగా కేసులు పరిష్కరించుకోవలసినదిగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ తెలియజేశారు. న్యాయవాదులు, పోలీస్ అధికారులు, బ్యాంక్, రెవిన్యూ, మునిసిపల్, బి.యస్.ఎన్.ఎల్ అధికారులు ఈ మార్పును కక్షిదారులకు, ప్రజలకు తెలియజేయాలన్నారు.

## కోదండ రామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న యర్రం వెంకటరెడ్డి దంపతులు



పొదిలి,మేజర్ న్యూస్ : స్థానిక ఓబులశెట్టి వారి వీధిలోని కోదండ రామస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు భాగంగా మంగళవారం రెడ్డి జేఏసీ డాక్టర్స్ విభాగం సహాయ కార్యదర్శి డాక్టర్ ఎర్రం వెంకటరెడ్డి, పార్వతి దంపతులు పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎర్రం వెంకటరెడ్డి, పార్వతి దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు శనగపల్లి నాగేశ్వరరావు, వెంకట జయలక్ష్మి, మల్లేశ్వరిలు చీర పసుపు కుంకుమలను అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమానికి ఎర్రం వెంకటరెడ్డి దంపతులు ఆలయ కమిటీ సభ్యులకు 12000 అందజేశారు.

## వేమిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన నళినీ దేవి



కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్న రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి. ప్రభాకర్ రెడ్డిని కందుకూరు నియోజక వర్గానికి చెందిన టిడిపి నాయకురాలు, ఉన్నం రామయ్య ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ ఉన్నం నళినీ దేవి మంగళ వారం నెల్లూరు నగరంలోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య కందుకూరు నియోజక వర్గ రాజకీయాల గురించి కొంత సేపు చర్చ జరిగింది. ఈ సందర్భంగా నళినీ దేవి మాట్లాడుతూ రాజకీయ నాయకులకు పదవులు ముఖ్యమేనని, అయితే పదవుల కోసం ప్రాకు లాడకుండా అధిష్ఠానం ఆదేశాల మేరకు పనిచేయాల్సి ఉంటుందని అన్నారు.అదే సమయంలో కందుకూరు నియోజక వర్గంలో గత 20 సంవత్సరాల క్రితం ఎగిరిన తెలుగు దేశం పార్టీ జెండాను మళ్ళీ ఎగిరే విధంగా చేయడమే ప్రస్తుతం తన ముందు ఉన్న ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

కందుకూరు, మేజర్‌న్యూస్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు వరం లాంటిదని కొండికందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య అన్నారు. మంగళవారం కొండి కందుకూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్ 2 కార్యక్రమం ఆయన అధ్యక్షతన



, ఎంపీడీవో ప్రమీల రాణి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ దీర్ఘకాలిక, అనారోగ్యంతో బాధపడుతూ ఇతర ప్రాంతాలకు వెళ్ళలేని రోగులకు వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి,స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డికి దక్కుతుందన్నారు. 560 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇఓ చంద్రసేన్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు రషీద్ , స్వప్న , రాంబాబు, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది క్యాంపుకు హాజరైన డాక్టర్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాకేష్ ,గైనకాలజిస్ట్ డాక్టర్ సుగుణ కుమారి,జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్ తులసీరామ్, ఆప్తమాలజిస్ట్ మురళీకృష్ణ రెడ్డి ,వాలంటీర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నారాయణరెడ్డికి కృష్ణచైతన్య ఘన నివాళి



మార్కాపురం, మేజర్‌న్యూస్: సోమవారం రోజున మేకలవారిపల్లె టోల్ గేట్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మేకలవారి పల్లె గ్రామనికి చెందిన నారాయణ రెడ్డి మరణించడంతో వారి భౌతిక కాయానికి గిద్దలూరు శాసన సభ్యులు, మార్కాపురం వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణచైతన్య ఘనంగా నివాళులర్పించారు.

## పరీక్షల సమయంలో జిరాక్స్ సెంటర్ల తెరవొద్దు



పొదిలి,మేజర్‌న్యూస్ : ఇంటర్, టెన్త్ పరీక్షల సమయంలో జిరాక్స్ సెంటర్‌ల యజమానులు తగు జాగ్రత్తలు తీసుకుని సహకరించాలని సిఐ మల్లిఖార్జునరావు, ఎస్సై కోటయ్య చెప్పారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో జిరాక్స్ సెంటర్‌ల యజమానులతో సమావేశం జరిగింది. పరీక్షల కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో ఉంటే సెంటర్లను అసలు పరీక్షల సమయంలో తెరవొద్దని సూచించారు. జిరాక్స్ సెంటర్‌ల వద్దకు విద్యార్థులు, లేదా ఇతర వ్యక్తులు ఎవరైనా పరీక్షల సమయంలో మైక్రో జిరాక్స్ లేదా, జిరాక్స్‌ల కోసం వస్తే, వారి మీద అనుమానాలుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు.

## సిద్ధం సమావేశంలో పట్టణ కన్వీనర్ నూర్జహాన్



పొదిలి,మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి,వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఆధ్వర్యంలో మంగళగిరి లోని సికె కన్వెన్షన్ సె ంటర్‌లో మేము సిద్ధం మా బూతు సిద్ధం పేరుతో సమావేశం జరి గింది. సమావేశంలో గిద్దలూరు శాసన సభ్యులు, మార్కాపురం పార్టీ సమన్వయకర్త అన్నా రాంబాబుతో కలిసి, పట్టణ వైసీపీ కన్వీనర్ నూర్జహాన్ బేగం పాల్గొన్నారు. ప్రచారం, పోలింగ్ తదితర విషయాల పట్ల జగనన్న దిశా నిర్దేశం చేశారని, నూర్జహాన్ తెలిపారు.

## కళాశాల ఆవరణ చుట్టూ పారిశుద్ధ్య పనులు



పొదిలి,మేజర్‌న్యూస్ : పొదిలి,మేజర్‌న్యూస్ : విశ్వనాధపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల ఆవరణ చుట్టూ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి పర్యవేక్షణలో పారిశుద్ధ పనులు నిర్వహిస్తున్నారు. ఆవరణ చుట్టూ నాలుగు రోడ్లు ఉన్నాయి. ఆవరణ చుట్టూ గోడకు, రోడ్డుకు మధ్యలో ఉన్న చెత్త, పిచ్చిమొక్కల తొలగింపు కార్యక్రమాలను చేపట్టారు. కమిషనర్ స్వయంగా ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ మారుతీరావు, మేస్త్రీలు సుబ్బారావు, కళ్యాణ్ పాల్గొన్నారు.

## అన్నదానానికి అనిల్ దంపతుల విరాళం



పొదిలి,మేజర్‌న్యూస్ : పట్టణంలోని ఓబులశెట్టి వారి వీధిలో శ్రీకోదండ రామస్వామి ఆలయంలో బ్రహ్మోత్స వాలు నిర్వహి స్తున్నారు. వరికుంట్ల అనిల్, సురేఖ దంపతులు అన్న దానం కోసం రూ.10వేల విరాళం అందచేశారు. ఈసందర్భంగా ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు శనగపల్లినాగేశ్వరరావు, వారి సతీమణి జయలక్ష్మి మల్లీశ్వరి చేతుల మీదుగా, అనిల్, సురేఖ దంపతులకు పట్టు వస్త్రాలను అందచేశారు. ఆలయ పూజారి ప్రత్యేక పూజల అనంతరం ఆశీర్వచనం ఇచ్చి, తీర్థ ప్రసాదాలను అందించారు.

## క్రీడాకారులతో వైసిపి బంతాట: ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అధికార వైసీపీ నేతలు క్రీడాకారుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం పత్రికా ప్రకటనలో విమర్శించారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రంజి కెప్టెన్సీ గా పనిచేసిన హనుమ విహారి విషయంలో వైసీపీ నేతల చర్యలను ఖండించారు. ఒక వైసీపీ నేత కుమారుడిని మందలించాడన్న కారణంతో హనుమ విహారిని కెప్టెన్సీ బాధ్యతలు నుంచి వైదొలిగేలా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఒత్తిడి చేసిందన్నారు. దీంతో తనకు జరిగిన అన్యాయానికి మనస్తాపం చెందిన హనుమ విహారి, ఇకపై తాను ఆంధ్ర టీంకు ఆడబోనని ప్రకటించారని తెలిపారు. హనుమ విహారి తప్పేమీ లేకపోయినా డ్రెస్సింగ్ రూమ్ లో జరిగిన చిన్న విషయం మీద నానా రాద్ధాంతం చేసి అతన్ని కెప్టెన్సీ నుంచి వైదొలిగేలా చేయడం బాధాకరమన్నారు. ఈ విషయంలో తోటి క్రీడాకారులు సపోర్టు విహారికే ఉందన్నారు. 56 నెలల పాలనలో క్రీడాభివృద్ధికి వైసిపి ప్రభుత్వం చేసింది ఏమీ లేకపోగా, క్రీడా వ్యవస్థను నీరుగారుస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ట దిగజార్చుతున్నారని విమర్శించారు. హనుమ విహారికి మంత్రి రోజా వెంటనే క్షమాపణలు చెప్పి అతనికి తిరిగి కెప్టెన్సీ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

**మధ్యనిషేధంపై మాటతప్పిన జగన్.....**

ఎన్నికలకు ముందు సంపూర్ణ మధ్యపాననిషేధం చేస్తానని హామీ ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డి, ముఖ్యమంత్రి అయ్యాక మాట తప్పి మద్యం రేట్లను మూడు రెట్లు పెంచాలని నాగేశ్వరరావు అన్నారు. నాసిరికం మద్యం అమ్మి వాటి ద్వారా ఈ 56 నెలల పాలనలో సుమారు రెండు లక్షల కోట్ల ఆదాయాన్ని తాడేపల్లి ప్యాలెస్ లో పోగుచేశారని ఆరోపించారు. పిచ్చి బ్రాండ్లు తాగి రాష్ట్రంలో దాదాపు 35 లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని ఆసుపత్రుల పాలయ్యారని, వారిలో 30 వేల మంది ఏకంగా ప్రాణాలు కోల్పోయారని అన్నారు. అలాగే రాబోయే 15 సంవత్సరాలు పాటు మధ్య ఆదాయాన్ని తాకట్టుపెట్టి 40 వేల కోట్లు అప్పు తెచ్చారని అన్నారు. మద్యం షాపుల్లో డిజిటల్ పేమెంట్స్ ను అనుమతించకుండా వైసిపి నేతలు పెద్ద స్కామ్ చేస్తున్నారని తెలిపారు. నాసిరకం మద్యం పోవాలన్నా, మహిళల మాంగల్యాలు నిలబడాలన్నా జగన్ పోవాలి, చంద్రన్న రావాలి అని నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## 29న శ్రీజనార్ధన స్వామి ఆలయంలో నూతన రాజగోపుర కలశ ప్రతిష్ట,ధ్వజస్తంభ ప్రతిష్ట



కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ స్కందపురి జనార్ధన స్వామి దేవస్థానంలో ఈనెల 29వ తేదీ గురువారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల లోపు నూతనంగా నిర్మించిన రాజగోపురము కలశ ప్రతిష్ట, నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట జరుగునని ఆలయ కార్యనిర్వాహణాధికారి బైరాగి చౌదరి, ఆలయ చైర్మన్ రావుల కొల్లు బ్రహ్మానందం తెలిపారు. ఆలయ అర్చకులు కందుకూరు శ్రీనివాస దీక్షితులు, వెంకట అనంత దీక్షితులు, అనిల్ కుమార్ స్వాముల ఆధ్వర్యంలో శ్రీ జనార్ధన స్వామి వారిని, ప్రసన్నాంజనేయ స్వామి వారిని కన్నుల పండగ గా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా టీటీడీ వేద పండితులు వేదాంతం విష్ణు భట్టాచార్యులు, శ్రీధర్ స్వామి వాళ్ల ఆధ్వర్యంలో ప్రతిష్టా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. సోమవారం సాయంత్రం అంకురార్పణ జరిగింది. మంగళవారం పుణ్యాహం, పంచగవ్యారాధన, రక్షాబంధనం, కల్మష హోమం, అక్షిన్మోచనం,పంచగవ్యాధివాసంకార్యక్రమాలు, రాత్రి పుణ్యాహం, అగ్ని ప్రతిష్ట,కలశావాహన,కలశారాధన, ఉక్త హోమం నిర్వహించి అనంతరంహారతి తీర్థప్రసాదాలు అందజేశారు. 29వ తేదీన ఉదయం 5 గంటల నుంచి ప్రతిష్టా కార్యక్రమాలు మొదలవుతాయని, ఆలయంలో సేవ చేసేవారు ముందుగా తనను సంప్రదించాలని ఆలయ ఈవో బైరవి చౌదరి తెలిపారు. ప్రతిష్టానంతరం సాయంత్రం ఐదు గంటలకు శాంతి కళ్యాణం, వీధి ఉత్సవం, ధ్వజారోహణ జరుగుతుందని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్వామి వారి సేవకులు పాల్గొన్నారు.

## అమర్నాథ్‌ను కలిసిన జంకె



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఏపిఐఐసి కార్యాలయంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌ని మంగళవారం ఏపీఐఐసి చైర్మన్, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు, మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

## వి.పి.ఆర్ కు మద్దతు తెలిపిన టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్



కందుకూరు,మేజర్‌న్యూస్: రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకం రెడ్డికు టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ తన మద్దతు తెలిపారు. మంగళవారం రాజేష్ ఆధ్వర్యంలో పలువురు టీడీపీ నాయకులు వేమిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నెల్లూరులోని ఆయన నివాసానికి చేరుకున్న నాయకులు వేమిరెడ్డికి పుష్పగుచ్ఛం, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులందరితో మాట్లాడారు,ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు వేమిరెడ్డి. ఈ సందర్భంగా టిడిపి నాయకులు వచ్చే ఎన్నికల్లో వేమిరెడ్డి వెంట తామందరం నడుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు రాష్ట్ర సర్పంచ్ ల సంఘం ఉపాధ్యక్షులు పులివర్తి బసవయ్య నాయుడు,మజీఎంపిపి పొడపాటి శ్రీను,కందుకూరు మండలం టిడిపి మాజీ అధ్యక్షులు పొడపాటి వంశీ, రాష్ట్ర బీసీ నాయకులు ఆవుల



నరసింహారావు, తెలుగుదేశం పార్టీ నెలూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి అమ్మనబ్రోలు రమేష్,మర్రిబోయిన శ్రీహరి,మానం శ్రీనివాసరావు,సాలి రాఘవేంద్ర, శివాజీ, మువ్వా మల్లికార్జున , శ్రీను, సుబ్బారావు,మాలకొండయ్య, రవి, సుబ్బారావు, బి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు,హరిబాబు, కాకు వేణు, డి. మాల కొండయ్య, మరిబోయిన వెంకయ్య, పిగిలి శ్రీనివాసులు, కరేటి గోపాల్, గంజి రామకోటయ్య, కత్తి వసుంధర, కటారి హరి, కారుమంచి తిరపతమ్మ,గోరంట్ల బ్రహ్మనాయిడు, మాజీ సర్పంచ్ గంగవరపు బ్రాహ్మయ్య ,నడిపినేని లక్ష్మినర్సింహా,కంచెర్ల వెంకటేశ్వర్లు, కొలూరి మోహనరావు, వెంకయ్య,జియాజుద్దీన్, కరిముల్లా, కలవకూరి మణి, కిరణ్, రవీందర్,వసంత, పద్మా,క్రిష్ణవేణి, సునీత, సరోజనమ్మ ఉన్నారు.

# జగన్ పాలనలో క్రీడా వ్యవస్థ నిర్వీర్యం

## 56నెలల పాలనలో క్రీడాభివృద్ధి శూన్యం

### టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జగన్ ప్రభుత్వం క్రీడాకారుల భవిష్యత్తుతో ఆడుకుంటుందని, క్రీడాభివృద్ధికి 56 నెలల పాలనలో చేసింది ఏమీ లేదని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ పత్రిక ప్రకటన ద్వారా విమర్శించారు. ఈ సందర్భంగా నూకసాని మాట్లాడుతూ క్రికెట్ టీంలో 17వ స్థానంలో వున్న వైకాపా నేత కుమారుడిని తెలుగు తేజం, టీం ఇండియా టెస్ట్ స్పెషలిస్ట్ హనుమ విహారి మందలించాడనే కారణంతో అతన్ని ఆంధ్రా రంజీ కెప్టెన్సీ బాధ్యతల నుంచి వైదొలగేలా ఒత్తిడి చేసి ఆంధ్ర క్రికెట్ అసోషియోషన్, తనకు జరిగిన అన్యాయానికి మనస్తాపం చెందిన హనుమ విహారీ ఇక పై తాను ఆంధ్ర టీం కు ఆడను అని సోషల్ మీడియా ప్లాట్ ఫాం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనిపై టీం మేట్స్ అందరూ స్పందిస్తూ విహారీ తప్పేమి లేదని, డ్రస్సింగ్ రూంలో జరిగిన చిన్న విషయంపై కెప్టెన్సీ బాధ్యతల నుంచి వైదొలిగేలా చేయడం బాధాకరం అని అన్నారు. చిన్న చిన్న ఘటనలు జరిగినప్పుడు తామందరం అక్కడే ఉన్నామని, సపోర్ట్ స్టాఫ్ కూడా అక్కడే ఉందని చెప్పారు. ఆ మాటలు కేవలం చాలా సాధారణంగా జరిగేవేనని, క్రికెట్ టీం సభ్యులందరూ ఇదే విషయంపై ఆంధ్రక్రికెట్ అసోషియేషన్‌కు సభ్యులందరూ ఒక మెమొరాండం సమర్పించారు. విహారీని కెప్టెన్‌గా కొనసాగించాలని కోరారు. ఆశ్విన్ సహా అనేక మంది విహారికి సంఘీభావం ప్రకటించారు, ఆంధ్ర క్రికెట్ అసోషియోషన్ రాజకీయ ఒత్తిడికి గురై రాష్ట్రానికి ప్రతిష్ఠ తెచ్చే విహారి పట్ల అనుసరించిన విధానం సరైనది కాదని క్రికెట్ అభిమానులు అందరూ వ్యాఖ్యానిస్తున్నారు. జగన్ రెడ్డి పాలనలో క్రీడా వ్యవస్థను నీరు కారుస్తున్నారు. క్రీడాభివృద్ధికి 56 నెలల పాలనలో చేసింది ఏమీ లేదు. దీనిపై యువతలో వ్యతిరేఖత ఎక్కువ అయ్యింది. హనుమ విహారికి మంత్రిరోజా క్షమాపణలు చెప్పి అతనికి తిరిగి కెప్టెన్సీ ఇచ్చి రాష్ట్ర క్రీడాభివృద్ధికి తోడుపడాలని తెలిపారు.

# పేదల కోసం పనిచేసేదే టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వం: వేగేశన నరేంద్రవర్మ







బాపట్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ టిడిపి, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి జాతీయ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ సంయుక్తంగా ఇంటింటికి తెలుగుదేశం లిమీ మాట – నా బాట, జనసేన టిడిపి జనబాట కార్యక్రమంలో భాగంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో పిట్టలవానిపాలెం మండలం అల్లూరు గ్రామములోని రెడ్ల పాలెం లో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులతో కలిసి వెళ్లి లిటిడిపి, జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టోను మహిళామణులకు వివరించారు.

అనంతరం తన గురించి వివరించే పుస్తకం మరియు చీర, చేతి సంచి ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ పేదల కోసం పనిచేసే దే టిడిపి, జనసేన సంకిర్ణ ప్రభుత్వమని,రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలన్నరు. నీతి, నిజాయితీ తో పని చేస్తానని, మీ అందరికి అందుబాటులో వుంటానని అన్నారు. గ్రామంలో వున్న ప్రతి సమస్యలను ప్రజలని అడిగి తెలుసుకొని, అధికారంలోకి రాగానే తీరుస్తానని అన్నారు. వైసీపీ అరాచక పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పకుండా చెపుతారన్నారు. బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని ప్రజలందరు ఆశీర్వాదించి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, జనసేన సైనికులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో వీక్షణ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్





బాపట్ల మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తి చేయుటకు వ్యక్తిగత శ్రద్ధతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్ నుండి జిల్లాలోని ఆర్ డి ఓ లు, మున్సిపల్ కమీషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలతో ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలైన కన్వేనియన్స్ డీడ్స్, రిజిస్ట్రేషన్స్, హౌసింగ్, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, గ్రామ సచివాలయాలు, ఆర్ బి కె లు, హెల్త్ సెంటర్ల నిర్మాణం తదితరాలపై జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్ తో కలసి జిల్లా కలెక్టర్ వీక్షణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కన్వేనియన్స్ డీడ్స్ ను వెంటనే ప్రజలకు అందించాలన్నారు. అదేవిధంగా రిజిస్ట్రేషన్స్ చేయించే ప్రక్రియను మండల స్థాయి అధికారులు ఇతర అధికారులతో సమన్వయం చేసుకొని పూర్తిచేయుటకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై ఆర్ డి ఓ లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేయుటకు యంపిడిఓలు ప్రణాళి కాబద్ధంగా, రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకొని తదనుగుణంగా పూర్తి చేయుటకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా గృహ నిర్మాణానికి సంబంధించి వివిధ దశల్లో ఉన్న నిర్మాణాలను తరువాతి దశకు తీసుకువెళ్లేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని, నిర్ణీత సమయంలో పూర్తి చేయుటలో నిర్లక్ష్యం వహించే సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ లపై క్రమశిక్షణ చర్యలకు కూడా వెనుకాడేది లేదన్నారు. అదేవిధంగా ఇప్పటికే నిర్మాణాలు పూర్తయినటువంటి గ్రామసచివాలయ బిల్డింగులు, ఆర్‌బికేలు, హెల్త్ క్లినిక్స్‌ను సంబంధిత ప్రజా ప్రతినిధులతో చర్చించి ప్రారంభించుటకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈసమావేశంలో హౌసింగ్ పీడీ ప్రసాద్, డ్వామా పిడి అర్జున్, డిఆర్డిఏ పిడి కృష్ణ, పంచాయతీరాజ్ ఎస్ఇ హరి రామకృష్ణ, జిల్లా వైద్య శాఖధికారి విజయలక్ష్మి పాల్గొన్నారు.

# జగన్‌కు ఓటమి తప్పదు

## వైసీపిని గద్దెదించేందుకు ప్రజలంతా 'సిద్ధం'

### ఒంగోలులో బిజేపి 'ప్రజా పోరు' యాత్రలో యోగయ్యయాదవ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఓటమి భయంతోనే జగన్ సిద్ధం సభలు నిర్వహిస్తున్నారని, ప్రజలు కూడా ఆయన్ను గద్దె దించేం దుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని భారతీయ జనతా పార్టీ ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ ఎద్దేవా చేశారు. బిజెపి అధిష్టానం ఆదేశాలతో ఒంగోలులో చేపట్టిన బిజెపి ప్రజా పోరు యాత్రకు విశేష స్పందన లభిస్తోంది. నగరంలోని నెల్లూరు బస్టాండ్, రత్న మహల్ దగ్గర నుండి ఆంధ్ర బ్యాంక్ మీదగా సీవిఎన్ రీడింగ్ రూం పొట్టి శ్రీరాములు బొమ్మ కూడలిలో తదుపరి గాంధీ రోడ్ గాంధీ బొమ్మ కూడలిలో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడేకొద్ది జగన్మోహన్‌రెడ్డికి భయం పట్టుకుందన్నారు. అరాచక పాలనను గద్దె దించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికల ముందు అబద్దపు హామీలు గుప్పించి ప్రజలను, రైతులను, యువతను నమ్మించి జగన్ నట్టేట ముంచాడు. రానున్న ఎన్నికల్లో వాళ్ళే జగన్ అన్నీ వర్గాల ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఓటమి భయంతోనే సిద్ధం సభలు నిర్వహిస్తున్నారని అన్నారు. జగన్‌ను గద్దె దించేందుకు సిద్దంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. బిసీ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించాలని ఏళ్ల తరబడి డిమాండ్‌ను మోడీ హాయాంలోనే జరిగిందన్నారు. మోడీ పాలనలో దేశం సుభిక్షంగా ఉంటుందని, ఏపీ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. బిజెపిని ఆదరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బిజెపి ఒంగోలు పార్ల మెంట్ కన్వీనర్ శెగ్గం శ్రీనివాసరావు, తోగంటి శ్రీనివాసరావు, ప్రకపోరు కన్వీనర్ గుర్రం సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షురాలు బి. పద్మావతి, కోటేశ్వరి, సత్యవతి, పి. దామోదర, రాయపాటి అజయ్, ఐ. సీతా రామయ్య, మఠం పల్లి దుర్గేష్, కాటా రాధాకృష్ణ మూర్తి, కొరారి సుధాకర యాదవ్, పి. తిరుమల, ఏ. సంజీవ కుమార్ యాదవ్, గుఱ్ఱం రంగనాథ్, విజయ్ మోడీ, ఏ. రామాంజనేయులు, చాపల హరికృష్ణ, చింగోటి రాజేష్ వర్మ, మిరియం శ్రీనివాసరావు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తి చేయుటకు వ్యక్తిగత శ్రద్ధతో పని చేయాలి

### అధికారులకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌భాషా ఆదేశం



నెల్లూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ప్రాధాన్య తాంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తి చేయుటకు వ్యక్తిగత శ్రద్దతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్ నుండి జిల్లాలోని ఆర్‌డిఓలు, మున్సిపల్ కమీషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలతో ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలైన కన్వేనియన్స్ డీడ్స్, రిజిస్ట్రేషన్స్, హౌసింగ్, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, గ్రామ సచివాలయాలు, ఆర్‌బికెలు, హెల్త్‌సెంటర్ల నిర్మాణం తదితరాలపై జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్‌తో కలసి జిల్లా కలెక్టర్ వీక్షణ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కన్వేనియన్స్ డీడ్స్‌ను వెంటనే ప్రజలకు అందించాలన్నారు. అదేవిధంగా రిజిస్ట్రేషన్స్ చేయించే ప్రక్రియను మండల స్థాయి అధికారులు ఇతర అధికారులతో సమన్వయం చేసుకొని పూర్తిచేయుటకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై ఆర్‌డిఓలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేయుటకు యంపిడిఓలు ప్రణాళి కాబద్ధంగా, రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకొని తదనుగుణంగా పూర్తి చేయుటకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా గృహ నిర్మాణానికి సంబంధించి వివిధ దశల్లో ఉన్న నిర్మాణాలను తరువాతి దశకు తీసుకు వెళ్లేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని, నిర్ణీత సమయంలో పూర్తి చేయుటలో నిర్లక్ష్యం వహించే సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ లపై క్రమశిక్షణ చర్యలకు కూడా వెనుకాడేది లేదన్నారు. అదేవిధంగా ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన టువంటి గ్రామ సచివాలయ బిల్డింగులు, ఆర్ బి కే లు, హెల్త్ క్లినిక్స్‌ను సంబంధిత ప్రజా ప్రతినిధులతో చర్చించి ప్రారంభించుటకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ ప్రసాద్, డ్వామా పిడి అర్జున్, డిఆర్డిఏ పిడి కృష్ణ, పంచాయతీరాజ్ ఎస్ఇ హరిరామకృష్ణ, జిల్లా వైద్యశాఖధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపికి పట్టం కట్టండి...సైకోను ఇంటికి పంపండి : దామచర్ల

### చంద్రబాబుతోనే ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### ఒంగోలు అభివృద్ధిని మరిచిన పాలకులకు ఓటు రూపంలో బుద్ధి చెప్పాలి

### 3వ డివిజన్‌లో 'జనం కోసం జనార్ధన్', 'బాబు షూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ'





ఒంగోలు, మేజర్‌న్యూస్ :టిడిపి పాలనలో అన్నీ వర్గాల ప్రజలు సంతోషంగా ఉండారని, రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ అన్నారు. 3వ డివిజన్‌లో 'జనం కోసం జనార్ధన్ – బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్, బలరాం, భరత్ కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికి వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్నారు. డివిజన్‌లో మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు.

చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కొరారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, బండారు మదన్, 3వ డివిజన్ అధ్యక్షులు పటాన్ ముహమ్మద్ ఖాన్, డొక్కా శ్రీను, కొక్కిలగడ్డ సముద్రాలు, కోమటినేని పద్మావతి, షైక్ అభిషేక్, షైక్ కరీముల్లా, కొక్కిలగడ్డ లక్ష్మి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి రాజకీయ క్రీడకు తెదేపా యువకులు చెక్





కొండపి, మేజర్‌న్యూస్: కొండపి మండలం వెన్నూరు గ్రామానికి చెందిన తెదేపా యువకులు మేడిబోయిన శ్రీను, మెలిక వంశీలు తమ సమీప బంధువైన వైకాపా నాయకుడితో కలసి యాదృచ్ఛికంగా మంత్రి ఆదిమూలపు సురేష్ వద్దకు వెళ్ళినప్పుడు తెదేపాకు చెందిన వారని తెలిసి పార్టీలో చేరారని బలవంతంగా కండువాలు కప్పారు. అయితే అదే యువకులు తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావుని కలిసి తామెప్పుడూ తెలుగుదేశంతోనే అని పార్టీ కండువాలు కప్పుకున్నారు.

# కందుకూరు వైకాపా అభ్యర్థిగా ఎమ్మెల్యే బుర్రా



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు వైసిపి అభ్యర్థిగా కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ పేరు దాదాపు ఖరారయ్యింది. మంగళవారం సీఎం జగన్ మోహన్ రెడ్డి తో భేటి అనంతరం ఫైనల్ చేసినట్టు తెలుస్తుంది. పది రోజుల క్రితం కందుకూరు వైసిపి సమన్వయకర్తగా అరవిందయాదవ్‌ను నియమించారు. కందుకూరు వెళ్ళేందుకు అరవింద సుముఖంగా లేక పోవడంతో బుర్రా మధుసూదన్ యాదవ్ ను ఖరారు చేసినట్టు తెలుస్తుంది. అంతక ముందు బుర్రా కూడా కందుకూరులో పోటీ చేసేందుకు ఆశక్తి చూపలేదు. కనిగిరి సీటే కావాలని వేచి చూసారు. కొన్ని రాజకీయ పరిణామాలు నేపథ్యంలో వైకాపా అధిష్టానం కందుకూరు నుంచి ఎమ్మెల్యే బుర్రను పోటీలో దించనుంది. గురువారం లోపు అధికార ప్రకటన వెలువడే అవకాశాలు ఉన్నాయి

# దామచర్ల గెలుపునకు కృషి చేస్తాం: జనసేన కార్పొరేటర్ మలగా

### – కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్ది దామచర్లకు అభినందనలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: దామచర్ల గెలుపుకు జనసేన శ్రేణులు కృషి చేస్తామని జనసేన నగర అధ్యక్షులు, 38వ డివిజన్ కార్పొరేటర్ మలగా రమేష్ అన్నారు. టిడిపి, జనసేన కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌ను మలగా బృందం కలిశారు. పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. మీ విజయానికి శక్తివంచన లేకుండా శ్రమిస్తామని మలగా దామచర్లతో పేర్కొన్నారు. మలగా రమేష్‌తో పాటు జనసైనికులు ఉన్నారు.

# గిద్దలూరు కూటమి అభ్యర్థి ముత్తుముల ఆశోక్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలి

### – టిడిపి, జనసేన శ్రేణులు ఐక్యతతో పని చేయాలి – తెదేపా పాలనలోనే ముస్లీం మైనార్టీల సంక్షేమం సాధ్యం

### కూటమి అభ్యర్థుల విజయానికి ముస్లీలంతా అండగా నివాలి

### ఆత్మీయ సమావేశంలో మాజీ శాసన మండలి చైర్మన్ మహమ్మద్ షరీఫ్ పిలుపు





గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల సంక్షేమం తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని మాజీ శాసన మండలి చైర్మన్ మహమ్మద్ షరీఫ్ అన్నారు. గిద్దలూరు పట్టణంలోని షాదీఖానాలో ఏర్పాటు చేసిన ముస్లిం మైనార్టీ సోదరుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిధులుగా తెలుగు దేశం పార్టీ మాజీ శాసనమండలి చైర్మన్ మహమ్మద్ షరీఫ్, గిద్దలూరు టీడీపి ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తక్ అహ్మద్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు రసూల్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మండలి చైర్మన్ మహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నాడు తెలుగుదేశం ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చి వారికి అన్నీ విధాలుగా అండగా నిలిచిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని గుర్తు చేశారు. నేడు అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి మైనార్టీల సంక్షేమాన్ని మరిచి వారిపై దాడులు చేయటమే పనిగా పెట్టుకున్నారని, ముస్లిం సోదరులపై వైసీపీ మూకలు దౌర్జన్యం చేస్తుంటే వైసీపీ ప్రభుత్వం చోద్యం చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ అరాచక పాలనను తరిమికొట్టటానికి ముస్లిం సోదరులంతా సిద్ధంగా ఉండాలని, గిద్దలూరు నియోజకవర్గంలో టీడీపి జనసేనల ఉమ్మడి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డిని గెలుపించేందుకు సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు మౌలానా ముస్తక్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలో దోపిడీ ప్రభుత్వం నడుస్తుందని, అధికారంలోకి వచ్చిన నాటి నుండి దోచుకోవటమే పనిగా పెట్టుకున్న జగన్ రెడ్డిని ఇంటికి సాగనంపాలన్నారు.

ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు, రాష్ట్ర, పార్లమెంట్ కమిటీ మైనార్టీ నాయకులు, ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


# బహిరంగ ప్రకటన

యిందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ అయిన దుగ్గిశెట్టి వెంకట సత్యనారాయణ (తండ్రి) చిన మాలకొండయ్య, కొత్త బజారు, కావలి గ్రామం, నెల్లూరు జిల్లా కాపురస్తుడు అను వారు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ తనకు సంబంధించిన సిరాస్థి ఒరిజినల్ రిజిష్టర్డ్ డాక్యుమెంట్స్ అయినటువంటి (1) భాగపంపిణీ / పార్టీషన్ డాక్యుమెంట్ నెం. 2604/1995, తేది. 20-12-1995, (2) స్థిరాస్తి విక్రయ పత్రం డాక్యుమెంట్ నెం. 586/2004, తేది. 03-04-2004, కావలి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, కావలి యందు రిజిష్టర్ కాబడినవి. అట్టి డాక్యుమెంట్స్ నా క్లయింట్ తేది. 19/02/2024వ తేదీన ఒంగోలులోని ఉపాస్ హాస్పటల్ నుండి ఆటోలో ఒంగోలులోని నివాసం ఉంటున్న తన కుతురి ఇంటికి పోయే మార్గంలో పైన చెప్పబడిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ కనిపించకుండా పోయినవి. ఎంత వెతికిననూ కనపించలేదు. కావున సదరు డాక్యుమెంట్స్ ఎవరికైననూ దొరికిన యెడల వారు ఈ క్రింది ఫోన్ నెంబర్‌కి గాని, చిరునామాకిగాని తెలియపరచగలరు.

**వేముల వెంకట పవన్ కుమార్**
B.Com.(Comp.), LL.B.
ADVOCATE
ONGOLE, Prakasam Dt., Cell : 98853 84348

## అకస్మాత్తుగా నగర పంచాయతీ పరిధిలోని సచివాలయాలను తనిఖీలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని క్లబ్ రోడ్డు కోట గడ్డ నంద్యాల రోడ్డు సచివాలయాలను మంగళవారం గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వి.శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేసి పలు దస్త్రాలను పరిశీలించి మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ ప్రజలకు నిత్యం సచివాలయాల్లో అందుబాటులో ఉంటూ పలు సమస్యలపై ప్రజలు ఇచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పౌర సేవలను విస్తృతంగా అమలు చేసి ప్రజలు అందించిన దరఖాస్తులను నిశితంగా పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలన్నారు. క్లబ్ రోడ్డు కోటగడ్డ నంద్యాల రోడ్డు వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వి.శ్రీనివాసరావుకి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మువ్వగోపాలుడు భక్తులకు దర్శనం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తర్లుపాడులో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీ వేణుగోపాలుడు హనుమంత వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. కార్యనిర్వహణ అధికారి ఈదుల చెన్నకేశవ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త జవ్వాజి విజయ భాస్కర రావు పర్యవేక్షణలో శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం హనుమంత వాహనం ఉభయ దాతలు: కశెట్టి జగన్ బాబు, యంయస్‌సి, బిఇడి, వారి ధ"ప "భాగ్యలక్ష్మి యంఎ బిఇడి వారిచే ప్రత్యేక పూజలు అర్చకులు కారంపూడి రమణచార్యులు, ఆగమనాచార్యులు భార్గవాచార్యులు, కారంపూడి సాయి మోహన్ చే ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు స్వామి వారికీ విశేష అలంకరణ కూనపులి రమణ శర్మ అలంకరించారు. అనంతరం తర్లుపాడు మాడ విధుల్లో భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు స్వామివారికి కాయాకర్పూరాలతో బ్రాహ్మరధం పట్టారు, ఉభయదాతలు కశెట్టి జగన్ బాబు వారిచే వినోద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల వాహన ఉభయదాతలు భక్తులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేంకు సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ బిఎన్ విజయ్ కుమార్ సూచనల మేరకు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మద్దినేని హరి బాబు ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని గుమ్మలంపాడులో బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ మహిళా టీం ఇంటింటికి తిరుగుతూ యువతకు ఉపాధి అవకాశాలు, స్కూళ్లకు వెళ్లే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం, ప్రతి ఏటా రైతుకు ఆర్థిక సహాయం, తదితర పథకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు నార్నే మాధవి లత, బాపట్ల పార్లమెంట్ మహిళ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాదెండ్ల సాహితీ, బొడ్డపాటి శ్రీదేవి, మండల తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు పులగర మేరమ్మ, బొడ్డపాటి సుందరమ్మ, నెప్పలి అనిత, బొడ్డపాటి లక్ష్మి, నువ్వుల రాజేశ్వరి, నెప్పలి తులసమ్మ, బొడ్డపాటి అంజమ్మ పాల్గొన్నారు.

## కారు ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మేకలవారిపల్లి గ్రామానికి చెందిన మేకల నారాయణరెడ్డి తండ్రి వెంకటరెడ్డి, 67 సంవత్సరాలు అను అతను గేదెలు మేపుకొని ఇంటికి వెళుతుండగా మేకలవారిపల్లి టోల్ ప్లాజా దగ్గర ఈ నెల 26న సాయంత్రం 05.15 గంటలకు మార్కాపురం వైపు నుండి ఒంగోలు వైపు వెళుతున్న షిఫ్ట్ డిజైర్ కార్ డ్రైవర్ తన కారును అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి మేకల నారాయణరెడ్డిని గుద్దగా తలకు బలమైన గాయమై చికిత్స నిమిత్తం కందుల ఓబుల్ రెడ్డి హాస్పిటల్‌లో చేరి చికిత్స పొందుతూ చనిపోయినాడు. తర్లుపాడు ఎస్సై వేముల సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తాడేపల్లిగూడెం సభను విజయవంతం చేయండి - గరికపాటి



దర్శి, మేజర్‌న్యూస్: అవినీతి అక్రమాలతో పేదల సామాన్యుల జీవితాలు నాశనం చేస్తున్న అరాచక వైసీపీ పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం.... అరాచక శక్తులను తరిమి వేయటానికి ప్రతి ఒక్కరు సిద్ధం అవ్వాలని దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ కోరారు. తాడేపల్లిగూడెంలో బుధవారం జరగనున్న జనసేన - తెలుగుదేశం భారీ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని ఆయన కోరారు. ఈ సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారని టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని గరికపాటి కోరారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం



దర్శి, మేజర్‌న్యూస్: శంకర్ విజన్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఎన్.ఆర్.ఈ.ఓ.సి.ఆ.పి డైరెక్టర్ సాని కొమ్ము తిరుపత రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా తిరుపత రెడ్డి మాట్లాడుతూ బి.పి, షుగర్, కంటి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. అందుకు సంబంధించిన పోస్టర్‌ను తిరుపత రెడ్డి మంగళవారం ఆవిష్కరణ చేశారు. ప్రజలందరూ ఈ అవకాశంను వినియోగించుకోవాలని కోరారు.

# వైసీపీ వీడి 22 కుటుంబాలు టీడీపీలో చేరిక



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని జమ్మి దోర్నాల గ్రామం, ఎస్సీ పాలెంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలో భాగంగా టిడిపి అధికారంలోకి వచ్చాక మహాశక్తి పథకం ద్వారా మహిళలకు మరియు ప్రజలకు అందించే పథకాల గురించి కరపత్రాలను పంచి వివరించారు. రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా 22 కుటుంబాలు ముస్లిం, బీసీలు వైసిపి నీడి తెలుగుదేశం పార్టీలో చేరి గూడూరు ఎరిక్షన్ బాబు సమక్షంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించాడు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మం డల కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి మైనార్టీ నాయకులు ఎస్కే మాబు, బట్టు సుధాకర్ రెడ్డి, ఎస్.కె.మజుంధర్, తడి మెట్ల శ్రీనివాస యాదవ్, టీడీపీ-జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మేము మా బూత్ సిద్ధం

**- హాజరైన దర్శి వైకాపా నాయకులు**



దర్శి, మేజర్‌న్యూస్: మంగళ గిరిలో జరిగిన మేము మా బూత్ సిద్ధం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల వైకాపా కన్వీనర్‌లు, జె.సి.ఎ కన్వీనర్‌లు నియోజకవర్గం ఇంచార్జ్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అధితిగా పాల్గొన్న సియం వై.ఎస్ జగన్ మోహనరెడ్డి మాట్లాడుతూ ఒక్కో బూత్‌కి అధ్యక్షులు ఒకరు, ముగ్గురు సభ్యులని నియమించాలని కోరారు. మండల కన్వీనర్‌లు, జె.సి.ఎ కన్వీనర్‌లు కమిటీలు ఏర్పాటు చేయాలని సియం ఆదేశించారని సమావేశంలో నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండల కన్వీనర్‌లు వెన్నపూస మహేష్, బిజ్జం సుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, దర్శి పట్టణ అధ్యక్షులు కట్టేకోట హరీష్, దర్శి వైస్ యంపిపి సోము దుర్గా రెడ్డి, మాజీ ఎ.యం.సి చైర్మన్ కెవి రెడ్డి, బత్తిన వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిజిపి రాజేంద్రనాథరెడ్డిని కలిసిన జంకె



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏపీఐఐసీ చైర్మన్, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షులు, మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి మంగళవారం విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వ డీజీపీ కె.వి.రాజేంద్రనాథరెడ్డిని వారి నివాసంలో క్యాంప్ ఆఫీసు నందు మర్యాదపూర్వకంగా కలవటం జరిగినది.

## రాజకీయ నాయకులతో సమావేశమైన ఈఆర్వో



కొండపి, మేజర్‌న్యూస్: కొండపి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏ.కుమార్ సమావేశామయ్యారు. ఆయన మంగళవారం సాయంత్రం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నాయకుల తో మాట్లాడారు. ఈ సందర్బంగా ఆయన ఓటర్ లిస్టుల గురించి నాయకులతో ప్రస్థావించారు. ఏఈఆర్వోలతో మాట్లాడుతూ ఏ పనిని పెండింగ్ పెట్టవదని, ఎప్పుడు వచ్చిన వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ కిరణ్ కుమార్, మిగిలిన 5 మండలాల తహసీల్దార్‌లు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్‌డివిజనల్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ఆధ్వర్యంలో జరిగింది. సభలో గత సమావేశంలో ఏటీఆర్ గురించి చర్చించారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలపై సబ్‌కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. యర్రగొండపాలెం, పుల్లలచెరువుకు సంబంధించిన సమస్యలు ప్రధానంగా లేవనెత్తారు. ఈ సమావేశాన్ని ఎంపిడిఓ మార్కాపూర్, కమిటీ మెంబర్ సెక్రటరీ తోట చందన ఏర్పాటు చేశారు. ఏఎస్‌డబ్ల్యూఓ అరుణ కుమారి, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎస్సీ, ఎస్టీ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కార్మిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం పోరాటాలు నిర్వహించాలంటే తమకు అవసరమైనటువంటి రాజకీయ అవగాహనను తెలుసుకోవడం అవసరమని సిఐటియు జిల్లా కార్యదర్శి జీవి కొండారెడ్డి తెలియజేశారు. స్థానిక సిఐటియు ఆఫీసులో పట్టణ అధ్యక్షులు బి.సుబ్బరాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నటువంటి కార్మిక వ్యతిరేక విధానాలను తెలుసుకోవడం కోసం కార్మిక వర్గానికి రాజకీయాలు తెలుసుకోవడం అవసరమని వాటిను జయప్రదం చేయడం కోసం మార్చి 17,18 తారీకుల్లో జరిగే కార్మిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని వారు కోరారు. పట్టణ కార్యదర్శి కార్మికులపై ఈ మధ్యకాలంలో దాడి పెరిగిందని దానిని తిప్పి కొట్టేందుకు కార్మిక వర్గం చైతన్యం కావాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి రాయితీలో రావడంలేదని వాటికోసం పోరాటం నిర్వహించాల్సిన అవసరం ఉందని వారు తెలియజేశారు. ఎం బాల శేషయ్య, ప్రభావతి, లక్ష్మీదేవి, చైతన్య, రంగమ్మ, మరియమ్మ, జే.నాగరాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి విద్యార్థిని అదృశ్యం, కేసు నమోదు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థిని అదృశ్యంపై విద్యార్థిని తల్లి పిర్యాదు మేరకు కేసునమోదు చేసి విచారిస్తున్నట్లు యస్ఐ జి. ప్రేమ్ కుమార్ తెలిపారు. వివరాలకు స్థానిక కస్తూర్బాగాంధీ విద్యాలయంలో పదవతరగతి చదువుతున్న సిఎస్ పురం పట్టణానికి చెందిన వై.నిఖిల అను విద్యార్థినికి జ్వరం వస్తుండగా ఈనెల 22వతేది సాయంత్రం 6గంటల సమయంలో కెజిబివి వ్యాయామ ఉపాధ్యాయురాలు రఫియా విద్యార్థిని ఇంటిదగ్గర వదలివెళ్లగా తల్లి లక్ష్మిరాజ్యం విద్యార్థిని నిఖిలను ఆస్పత్రిలో చూపించి పదవతరగతి ప్రీపబ్లిక్ పరీక్షలు జరుగుతున్నందున మరుసటిరోజు 23వతేది శుక్రవారం మధ్యాహ్నం కెజిబివిలో వదలిపెట్టీ వచ్చినట్లు 24వతేది ఆదివారం సాయంత్రం వ్యాయామ ఉపాధ్యాయురాలు సుమారు అయిదున్నర గంటల ప్రాంతంలో విద్యార్థిని నిఖిలను డాక్టర్ దగ్గరికి తీసుకురాగా ఏమైనా తినిపించుకుని రమ్మని చెప్పగా పిఇటి టీచర్ నిఖిలను తీసుకుని విద్యార్థిని ఇంటివద్దకు తీసుకురాగా ఇంటిదగ్గర ఎవరూ లేకపోవడంతో సదరు వ్యాయామ ఉపాధ్యాయురాలు నిఖిలకు మోహనలక్ష్మి అను విద్యార్థినిని తోడుగాఇచ్చి పాఠశాలకు వెళ్ళండి అని పంపించగా విద్యార్థిని నిఖిల కొంతదూరం వెళ్లినతరువాత తోడుగాఉన్న మోహనలక్ష్మి అను విద్యార్థినితో నీవు స్కూలుకుపో నేను మాఅమ్మమ్మ ఇంటికి వెళ్ళివస్తానని చెప్పి వెళ్లినట్లు రెండురోజులైనా విద్యార్థిని నిఖిల ఇంటికి రానందున చుట్టుపక్కల పరిసరాల్లో బంధువుల విచారించిన కనిపించలేదని మంగళవారం ఉదయం స్థానిక పోలీసుస్టేషన్లో విద్యార్థిని నిఖిల తల్లి లక్ష్మీరాజ్యం పిర్యాదుచేసినట్లు కేసునమోదు చేసి విచారిస్తున్నట్లు యస్ఐ తెలిపారు. విద్యార్థిని అదృశ్యంపై మంగళవారం కనిగిరి డిఎస్పీ రామరాజు, పామూరు సీఐ రామనాయక్, యస్ఐ ప్రేమ్ కుమార్ స్థానిక కెజిబివిలో సిబ్బందిని విద్యార్థిని ఇంటిదగ్గర, బంధువుల ఇండ్లవద్ద విచారించారు.

## పేస్‌లో ముగిసిన 3 రోజుల ఇన్నోవేటివ్ షోకేస్ అవగాహన



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో గత 3 రోజులుగా జరిగిన ఇన్నోవేటివ్ షోకేస్ అవగాహన కార్యక్రమం ఎఐయంఎల్, ఎయిడ్స్ విభాగాలు సంయుక్తంగా నిర్వహించారు. ఈ సదస్సును ఇన్‌స్టిట్యూట్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించగా సొసైటీ ఫర్ డేటా సైన్స్ సంస్థ పాల్గొంది. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, కార్యనిర్వాహకులుగా కళాశాల ప్రిన్సిపాల్ జివికె మూర్తి పాల్గొన్నారు. మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగంలో వస్తున్న కొత్త కొత్త టెక్నాలజీలకు అనుగుణంగా పేస్ కాలేజీలో నిర్వహిస్తున్న ఇటువంటి సదస్సులు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమన్నారు. కార్యక్రమంలో ఎఐయంఎల్, ఎయిడ్స్‌వి భాగాధిపతులు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి సోదరుడు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తిమ్మాపురం గ్రామంలోని ఆంజనేయ స్వామిని దర్శించుకున్న గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జ్, మార్కాపురం ఎమ్మెల్యే కె.పి.నాగార్జునరెడ్డి సోదరుడు కె.పి.కృష్ణమోహన్ రెడ్డి, పలువురు వైఎస్ ఆర్సిపి నాయకులు ఎర్రం వెంకటరామిరెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు.

## డా.కే.బాలరాజుపై వెంటనే చర్యలు తీసుకోవాలి

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తరచూ సమస్యలు వస్తుండడం వల్ల ఇటీవల స్థానిక ఎంఎల్ఏ, ఎంపిడిఓ తనిఖీలు నిర్వహించడం జరిగింది. కానీ సమస్యలు తీవ్రస్థాయి కావడంతో వైద్య సిబ్బంది మంగళవారం నిరసన గళం విప్పి డాక్టర్ పై తక్షణ చర్యలు తీసుకోవాలంటూ ధర్నాకు దిగారు. గ్రేడ్-2 డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కే.బాలరాజు సిబ్బందిని ముఖ్యంగా మహిళా సిబ్బందిని అనుచిత వ్యాఖ్యలతో ఇబ్బందులు పెట్టడం పరిపాటిగా మారిందని డాక్టర్ సిబ్బందినే కాకుండా రోగులపై కూడా తరచూ గొడవలకు దిగడంతో ఆసుపత్రికి రోగులు రావడం తగ్గిపోయిందని వాపోయారు. పోలీస్ వారికీ పిర్యాదు చేయడంతో పాటు, వైద్యాధికారుల దృష్టికి తీసుకుపోయిన అతని ప్రవర్తనలో మార్పు రాలేదని జిల్లా వైద్యాధికారులు స్పందించి తగు పరిస్కారం చూపాలని కోరుతూ, లిఖిత పూర్వక పత్రం జిల్లా వైద్యాధికారికి ఇస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.

## నేడు వాలంటీర్‌లకు వందనం

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని వాలంటీర్‌లకు వందనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యంపిడిఓ హనుమంత రావు తెలిపారు. పి.జి.ఎన్ కంప్లెక్స్‌లో ఈ కార్యక్రమం జరుగుతుంది అని మండలంలోని 18గ్రామ సచివాలయం పరిధిలోని వాలంటీర్‌లకు సన్మానం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, నియోజకవర్గం ఇంచార్జ్ శివ ప్రసాద్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు.

## నేరాలను నియంత్రించాలి: ఎస్పీ పరమేశ్వర రెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: జిల్లాలోని పోలీస్ కార్యాలయం, స్టేషన్ల స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడంలో భాగంగా మంగళవారం మార్కాపురం సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ నిర్వహించారు. ముందుగా సబ్ డివిజన్ చుట్టూ ఉన్న ఆవరణాన్ని, పాత బిల్డింగ్‌ను పరిశీలించారు. మార్కాపురం డిఎస్పీ, సీఐలు, ఎస్సైలలతో సమావేశం నిర్వహించి సబ్ డివిజన్‌లోని పోలీస్ సర్కిళ్లు, స్టేషన్లు వివరాలు, భౌగోళిక పరిధులు, ప్రతి పోలీస్ స్టేషన్‌లో నమోదయ్యే ముఖ్యమైన కేసుల వివరాలు, సబ్ డివిజన్ పరిధిలో జరిగే ముఖ్యమైన జాతరలు, జిల్లా సరిహద్దు ప్రాంతాల వివరాలు, నేర నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, గత ఎన్నికల తాలూకా నేరాలు, సంఘటనలు తదితర అంశాలపై పోలీస్ స్టేషన్ల వారీగా పోలీస్ అధికారులను ఎస్పీ ఆరా తీసి పలు సూచనలు తెలియజేశారు. గతంలో నమోదు కేసులు, వాటిపై చేసిన దర్యాప్తు, విచారణ స్థితిగతుల గురించి పోలీస్ అధికారులను అడిగారు. పోలీస్ స్టేషన్‌ల వారీగా పెండింగ్ కేసుల దర్యాప్తు, పురోగతి అడిగి తెలుసుకున్నారు. గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులను క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌తో ఛేదించి నిందితులకు తప్పనిసరిగా శిక్షింపడేలా చేయాలని, ఒక నిర్దిష్ట ప్లాన్ ఆఫ్ యాక్షన్‌తో పెండింగ్ కేసులను తగ్గించాలని, శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణకు విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, ఎన్ఫోర్స్మెంట్ వర్క్‌పై దృష్టి సారించాలని, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని, రానున్న శివరాత్రి దృష్ట్యా శ్రీశైలం రూట్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. రానున్న ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని అందరు పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, గడిచిన ఎన్నికల అనుభవాలను, జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను బలోపేతం చేసి ముందస్తు ప్రణాళికలు, చర్యలు అవసరమన్నారు. గ్రామ సందర్శన చెయ్యాలని, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా చట్టపరమై చర్యలుండాలని, నేర చరిత్ర కల్గిన వ్యక్తులు, ట్రబుల్ మాంగర్స్‌పై ప్రత్యేక నిఘా కొనసాగించాలని, గ్రామాల్లోని రాజకీయ నాయకులు, ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అవగాహన కల్పించాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మెలుగుతూ వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని, విధి నిర్వహణలో వృత్తి నైపుణ్యాన్నిపెంపొందించుకుంటూ ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలందించాలని, పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా కృషి చెయ్యాలని సూచించారు.

## టిడిపి హయాంలోనే రైతే రాజు



దర్శి, మేజర్‌న్యూస్: టిడిపి ప్రభుత్వ హయాంలో రైతులు కు అవసరం అయ్యే వ్యవసాయ, సూక్ష్మ సేద్యంకు సంబదించిన పరికరాలను సబ్సిడీపై అందించే వారు అని, ప్రస్తుత ప్రభుత్వం రైతులను గాలికి వదిలివేశారని కర్నాటి సుబ్బారావు అన్నారు. పల్లె పల్లెకి, టీడీపీ ప్రజయాత్ర కార్యక్రమం, దర్శి మండలం, తూర్పు వెంకటపురంలో కర్నాటి సుబ్బారావు అధ్యకతన జరిగింది. ఈ సంధ్బంగా టీడీపీ ప్రకాశం మాజీ లీగల్ సెల్ అధ్యక్షుడు పరిటాల సురేష్ మాట్లాడుతూ, యువత అంత చెడు మార్గం పట్టింది అంటే వైసీపీ ప్రభుత్వం కారణం అని, మళ్ళీ టీడీపీ వస్తేనే అందరికీ ఉద్యగాలు వస్తాయి అని అన్నారు. ఈ గాడి తప్పిన పాలనను గాడిలో పెట్టాలి అంటే, చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి అని అన్నారు. టీడీపీ హయాంలో రైతులను, రాజుగా చేసారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రైతులు అప్పుల ఊబిలోకి పోయినారు అన్నారు. టీడీపీ హయాంలో సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదుకున్నారు అని అన్నారు. అందుకే రైతు పక్షాన టీడీపీ ఎల్లప్పుడూ ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమం కర్నాటి సుబ్బారావు, బాస్యం వెంకటేశ్వర్లు, అరేటి కోటేశ్వరరావు, అరెటి పేరయా, కర్నాటి గాలెయ్య, రమణయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## టిడిపితోనే ఎస్‌సిల అభివృద్ధి



దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీతోనే ఎస్.సి.లకు సమూచిత స్థానం, రక్షణ, అభివృద్ధి అని నియోజకవర్గం ఎస్సి సెల్ అధ్యక్షులు పందుల మోషే అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాదిగ మహానాడు ఆధ్వర్యంలో 'చంద్రన్న మాటే - మాదిగలకు బాట' అనే గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు పందుల మోషే, టిడిపి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పరిశుద్ధరావు, ముండ్లమూరు, దొనకొండ, దర్శి, కురిచేడు, తాళ్లూరు మాదిగ మహానాడు అధ్యక్షులు సుధాకర్, నోవా, దేవా, యోగేశ్వరావు, ఏఫ్రాయం, టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధి వరగాని పౌలు, మండల పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, రాజు, జాన్ శామ్యూల్, సువయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యమ నేత వెంకటయ్యకి ప్రముఖులు నివాళి



దర్శి, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయ ఉద్యమ నేత సందు వెంకటయ్య అని ఆయన మృతి బాధాకరం అని మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు. రిటైర్డ్ ఎస్.ఎ (ఇంగ్లీషు) ఉపాధ్యాయులు చందు వెంకటయ్య (64) అనారోగ్యం కారణంగా హాస్పిటల్‌కి వెళ్తూ మార్గమధ్యంలో మరణించారు. వెంకటయ్య భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంభ సభ్యులను దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య జనసేన దర్శి నియోజకవర్గ నాయకులు గరికపాటి సోదరుడు గోపి, టీచర్స్, యు.టి.ఎఫ్, ఎ.పి.టి.ఎఫ్ సంఘాలు రాష్ట్ర దళిత సేన, ప్రజాసంఘాలు నాయకులు ప్రేమ్ కుమార్ తదితరులు నివాళ్ళు అర్పించారు.

## వైయస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శిగా సత్యనారాయణ యాదవ్



దర్శి, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ ప్రకాశం జిల్లా జనరల్ సెక్రటరీగా, దర్శి నియోజకవర్గ ఇన్చార్జిగా దర్శి మండలంలోని జముకుల దిన్నె గ్రామం సర్పంచి మర్రి సత్యనారాయణ యాదవ్‌ని వైసిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నాయకులు గౌతమ్ రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా దర్శి వైసీపీ ఇన్చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని మర్రి సత్యనారాయణ యాదవ్ అందుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ ఇన్చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా మర్రి సత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ నాకు ఇచ్చిన బాధ్యతల్ని పకడ్బందీగా నెరవేస్తూ ప్రజల కోసం కార్మికుల కోసం పనిచేస్తానన్నారు. ఇంతటి అవకాశం నాకు ఇచ్చిన పెద్దలు సీఎం జగన్మోహన్ రెడ్డికి వైయస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నాయకులు పునురి గౌతమ్ రెడ్డికి, దర్శి వైసీపీ ఇన్చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి, వైఎస్ఆర్ ట్రేడ్ యూని యన్ జిల్లా నాయకులు సుధాకర్ రెడ్డికి, రాష్ట్ర డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డికి, రాజంపల్లి వైసిపి నాయకులుకి అభినం దనలు తెలుపుతూ ధన్యవాదాలు తెలియజేశారు.